నేటి కందం-నేటికి అందం

హర్యతముగ చెలువొందగ
పర్యావరణమ్ముపై సభను నెలకొల్పన్
మర్యాద తోడ బ్రిక్సుల
చర్యను హర్షించి జగతి జయకార మిడెన్ !!

(పర్యావరణం మీద బ్రిక్స్ దేశాల సదస్సు ఢిల్లీ లోని భారత మంటపంలో జరగడం పట్ల అన్ని దేశాలు తమ హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ సదస్సు ద్వారా ప్రతి దేశంలోనూ పర్యావరణ హితంగా ఎన్నో చర్యలు తీసుకోబడతాయి.)

-రాధశ్రీ

సెల్:9494481210



# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com ఎడిటర్: బైస దేవదాస్ సెల్:9000065433 E-mail:netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 18-8-2026 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93 • Postal No.HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-500 001. సంపుటి :33 సంచిక:11 పేజీలు:6 వెల: రూ.1/-

## బీసీ గురుకులాలకు రూ.500 కోట్లతో శాశ్వత భవనాలు

అమరావతి, ఆగష్టు 17:మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలలకు శాశ్వత భవనాల నిర్మాణానికి రూ.500 కోట్ల సాస్కి నిధులు కేటాయించాలని నిర్ణయించినట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. అసెంబ్లీ సమావేశాల తొలిరోజు సోమవారం శాసన సభలో ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. బీసీ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు.ప్రస్తుతం అసంపూర్తిగా ఉన్న ఎంజేపీ బీసీ గురుకుల పాఠశాలల నిర్మాణాలను రూ.80 కోట్లతో పూర్తి చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. విద్యార్థులకు నాణ్యమైన వసతులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. బీసీ బాలికల విద్యను ప్రోత్సహించేందుకు ఆరు బాలికల బీసీ గురుకుల పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు తెలిపారు.

## తెలంగాణ ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల

### -2.64 కోట్ల మంది పేర్లతో కొత్త జాబితా

హైదరాబాద్, ఆగష్టు 17: తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ (రాఎఖీ)లో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితాను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్ల వివరాలను వెల్లడించారు. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ప్రారంభానికి ముందు రాష్ట్రంలో 3,38,26,448 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. గడువులోగా గణన పత్రాలు సమర్పించిన 2,64,87,214 మంది ఓటర్ల పేర్లతో ముసాయిదా జాబితాను రూపొందించినట్లు సీఈఓ పేర్కొన్నారు.

ఓటర్ల గణన ప్రక్రియ అనంతరం ఓటర్ల వివరాలను పరిశీలించగా భారీ సంఖ్యలో పేర్లు ధ్రువీకరణ అవసరమైన జాబితాలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. రాష్ట్రవ్యాప్తంగా 92 లక్షల మంది ఓటర్లకు నోటీసులు జారీ చేయనున్నట్లు సీఈఓ సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. వీరిలో వివరాలు సరిపోలని లేదా ఇంకా నిర్ధారణ కావాల్సిన ఓటర్లు ఉన్నారు.

ఇదే సమయంలో సుమారు 73 లక్షల మంది ఏఎస్‌బీ (గైర్హాజరు, చిరునామా మారినవారు, ఒకటికి మించి నమోదైనవారు) జాబితాలో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. నోటీసులు అందుకున్న ఓటర్లు తమ వివరాలపై వివరణ ఇచ్చేందుకు సెప్టెంబర్ 16 వరకు అవకాశంకల్పించారు.

పేర్లు లేకపోతే ఏం చేయాలి

గణన ప్రక్రియ తర్వాత ముసాయిదా జాబితాలో తమ పేరు కనిపించని అర్హులైన ఓటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు స్పష్టం చేశారు. అర్హత ఉన్నప్పటికీ పేరు జాబితాలో లేకపోతే ఫారం-6ఏ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు.

నోటీసులను బూత్ స్థాయి అధికారులు పోస్టు ద్వారా పంపనున్నట్లు సీఈఓ వెల్లడించారు. నోటీసు అందుకున్న వారు నిర్ణీత గడువులో తమ అభ్యంతరాలు, వివరాలను సమర్పించాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ ద్వారా ఓటర్ల జాబితాలో ఉన్న తప్పులను సరిచేసి అర్హులైన ప్రతి ఓటరుకు అవకాశం కల్పించడమే లక్ష్యంగా అధికారులు ముందుకు సాగుతున్నారు.

ముసాయిదా జాబితా విడుదలతో తెలంగాణలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ మరో కీలక దశకు చేరుకుంది. నోటీసులు అందుకునే ఓటర్లు తమ వివరాలను పరిశీలించి, అవసరమైన వివరణలను గడువులోగా అందించడం కీలకం కానుంది.

## 22-ఏ పేరుతో సామాన్యులను ఇబ్బంది పెడితే సహించబోం: మంత్రి పొంగులేటి



హైదరాబాద్, ఆగష్టు 17: సామాన్యులను 22-ఏ పేరుతో ఇబ్బంది పెడితే సహించేది లేదని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిహెచ్చరించారు. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పడం, ఆయా సమస్యల్లో జాప్యం చేస్తే ఇకపై సహించబోమని వార్నింగ్ ఇచ్చారు. 22-ం భూములపై సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఈరోజు (సోమవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. రంగారెడ్డి, మేడ్చల్ - మల్కాజిగిరి, సంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల అధికారులతో పలు కీలక అంశాలపై మంత్రి చర్చించారు.

ఫిర్యాదుల కోసం ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్..

సబ్‌రిజిస్ట్రార్‌ల వారీగా ఆయా దరఖాస్తుల గురించి అధికారులతో మంత్రి మాట్లాడారు. ఫిర్యాదుల కోసం ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి..?, ఎప్పటి నుంచి పెండింగ్‌లో ఉన్నాయి? అని అధికారులను ప్రశ్నించారు. పెండింగ్ దరఖాస్తులను ఎప్పటిలోగా పరిష్కరిస్తారో స్పష్టత ఇవ్వాలని ఆదేశించారు. 22-ంలో భూమి ఉందనే కారణంతో ఆ దరఖాస్తును తిరస్కరించొద్దని హుకుం జారీ చేశారు.

వాస్తవ పరిస్థితులపై సమగ్రంగా పరిశీలించాలి..

భూమి నిషేధిత జాబితాలోకి ఎందుకు వచ్చిందో ఆయా రికార్డులు, వాస్తవ పరిస్థితులపై సమగ్రంగా పరిశీలించాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. నిజమైన భూ హక్కుదారులకు న్యాయం చేస్తూనే ప్రభుత్వ భూములు, ఆస్తులను కాపాడాలని ఆదేశించారు. ప్రభుత్వ భూముల రక్షణ, ప్రజల హక్కుల విషయంలో నిర్లక్ష్యం చేస్తే తీవ్రంగా పరిగణిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు.

## విద్యార్థులు, పరిశ్రమలను కలిపే జాబ్ పోర్టల్.. దేశంలోనే తొలిసారి: మంత్రి వివేక

మెదక్, ఆగస్టు 17: దేశంలోనే మొదటిసారిగా పరిశ్రమలను విద్యార్థులను జాబ్ పోర్టల్ కనెక్ట్ చేస్తుందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఈరోజు(సోమవారం) జిల్లాలోని మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లిలోని పారిశ్రామిక ప్రాంతంలో జాబ్ పోర్టల్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో వెయ్యి పరిశ్రమలు ఉన్నాయని.. స్కిల్డ్ మ్యాన్ పవర్ అవసరం ఉందని అన్నారు. జిల్లా యంత్రాంగం, పరిశ్రమల యజమానులు కలిసి చేస్తున్న మంచి ప్రయత్నం ఇది అని చెప్పుకొచ్చారు. ఈ ప్రాంతంలో, దేశంలో నిరుద్యోగం పెద్ద సమస్యగా మారిందన్నారు. టామ్ కామ్ సంస్థ ద్వారా విదేశాల్లో ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామన్నారు.

స్థానిక పరిశ్రమలకు కూడా ఉద్యోగులను, స్కిల్డ్ లేబర్‌ను అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. విద్యార్థులు కేవలం సాఫ్ట్‌వేర్ పైనే దృష్టి సారించకుండా... ఇంకా చాలా రంగాల్లో కూడా మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. సింగరేణి ప్రాంతం మందమర్రిలో జర్మన్ నేర్పిస్తున్నామని.. వారిలో బీ2 లెవల్ వచ్చిందన్నారు. వారి కోసం రూ.25 లక్షల జీతం ఎదురుచూస్తోందని తెలిపారు. వీసా ఖర్చులను కూడా సగం వరకూ ప్రభుత్వమే భరిస్తోందని తెలిపారు. విదేశాలకు వెళ్తే ఎన్నో కుటుంబాలు బాగుపడతాయని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో దృష్టి మళ్లించి బంగారు ఆభరణాల చోరీ.. ఆరుగురి అరెస్ట్

హైదరాబాద్, ఆగస్టు 17: నగరంలో గత కొంత కాలంగా అమాయకుల దృష్టి మళ్లించి బంగారు ఆభరణాల చోరీలకు పాల్పడుతున్న ముఠా గుట్టును లంగర్‌హౌస్ పోలీసులు ఛేదించారు. ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి నుంచి భారీగా బంగారు ఆభరణాలు, నగదు, వాహనాలు, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిందితులు అమాయకులను టార్గెట్ చేసుకొని వారి దృష్టిని మళ్లించి విలువైన వస్తువులు, బంగారు ఆభరణాలను అపహరిస్తున్నారు. వరుసగా జరుగుతున్న చోరీలపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. సీసీటీవీ టీవీ ఫుటేజీలను పరిశీలించి, నిందితుల కదలికలను గుర్తించారు. ఆధారాలను సేకరించిన అనంతరం ఆరుగురిని అదుపులోకి తీసుకుని విచారించగా.. దృష్టి మళ్లించి చోరీలకు పాల్పడినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో సయ్యద్ అసద్, ఒమర్ ఖాన్, సయ్యద్ మొయిన్, అజర్ హుస్సేన్, మహ్మద్ ఇబ్రహీం, సయ్యద్ అబ్దుల్ మజీద్ ఉన్నారు.

అరెస్టైన నిందితుల నుంచి మొత్తం 13.5 తులాల బంగారు ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందులో నాలుగు బంగారు గాజులు, మూడు బంగారు గొలుసులు, ఒక లాకెట్, మూడు ఉంగరాలు ఉన్నాయి. వీటితో పాటు రూ.7.40 లక్షల నగదును కూడా స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. చోరీలకు ఉపయోగించినట్లు అనుమానిస్తున్న ఆటో, ఒక ద్విచక్ర వాహనం, ఆరు సెల్‌ఫోన్లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టైన నిందితుల్లో కొందరిపై గతంలోనే వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో షీటర్ కేసులు ఉన్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది.

## స్టీల్ ప్లాంట్‌లో ఇద్దరు మృతి.. అర్సిలార్‌మిట్టల్ కంపెనీ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగష్టు 17: రష్యా జరిపిన భారీ మిస్సైల్ దాడిలో.. అర్సిలార్ మిట్టల్ కంపెనీ ధ్వంసమైంది. అయితే ఉక్రెయిన్‌లో ఉన్న స్టీల్ ప్లాంట్‌ను పునరుద్ధరిస్తున్నట్లు ఆ కంపెనీ తన ప్రకటనలో చెప్పింది. రష్యా క్షిపణ దాడిలో కంపెనీకి చెందిన ఇద్దరు వ్యక్తులు మృతిచెందారు. మరో 13 మంది వర్కర్లు, కాంట్రాక్టర్లు గాయపడ్డారు. దాడి వల్ల ప్రధాని ఉత్పత్తి కేంద్రం, బ్లాస్ట్ ఫార్నస్ ప్రొడక్షన్ సెంటర్ డ్యామేజ్ అయ్యాయి. తాజా అటాక్ వల్ల కంపెనీలో స్టీల్ ఉత్పత్తి పాక్షికంగా నిలిపివేశారు.

అయితే ప్రస్తుతం సంబంధిత నిపుణులు డ్యామేజీని అంచనా వేస్తున్నారని, ఆపరేషన్స్‌ను మళ్లీ పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టారని అర్సిలార్‌మిట్టల్ కిరివి రిహ్ కంపెనీ ప్రతినిధి తెలిపారు. దాడి తర్వాత గాలింపు, రెస్క్యూ ఆపరేషన్స్ కొనసాగిస్తున్నామన్నారు. ఎమర్జెన్సీ రెస్పాన్స్ ప్లాన్‌ను అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఉక్రెయిన్‌లో అర్సిలార్ మిట్టల్ కిరివి రిహ్ అతిపెద్ద స్టీల్ ప్లాంట్. ఈ ప్లాంట్ వ్యూహాత్మక ఆర్థిక, భద్రతా కాంప్లెక్స్‌గా భావిస్తున్నారు.


## పాఠశాల గోడ కూలి విద్యార్థి మృతి.. మంత్రి నారా లోకేష్ దిగ్భ్రాంతి

అమరావతి, ఆగష్టు 17: సాలూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రహరీ గోడ కూలిన ఘటనలో పదో తరగతి విద్యార్థి అరుణ్ తేజ మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటనలో మరో విద్యార్థి గాయపడినట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను మంత్రి సంధ్యారాణి.. మంత్రి నారా లోకేష్‌కు వివరించారు. పాఠశాల ప్రహరీ గోడ కూలి విద్యార్థి మృతి చెందిన విషయం తెలుసుకున్న మంత్రి నారా లోకేష్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

విద్యార్థి అరుణ్ తేజ మృతి తనను తీవ్రంగా కలచివేసిందని మంత్రి పేర్కొన్నారు. బంగారు భవిష్యత్తు ఉన్న విద్యార్థిని కోల్పోవడం బాధాకరమన్నారు. అరుణ్ తేజ కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు. ఘటనలో గాయపడిన మరో విద్యార్థికి తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. అవసరమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధిత కుటుంబానికి రూ. 5లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు.

పాఠశాల ప్రహరీ గోడ కూలిన ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపిస్తామని మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఘటనకు గల కారణాలను గుర్తించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

## ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన ప్రశాంత్ కిషోర్



పాట్నా, ఆగష్టు 17: జన్ సూరజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిషోర్(పీకే) ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం బీహార్ శాసనసభలో స్పీకర్ ప్రేమ్ కుమార్ సమక్షంలో బంకిపూర్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆగష్టు 3వ తేదీన బీహార్‌లోని బంకీపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో పీకే ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. 1995 నుండి బీజేపీ కంచుకోటగా ఉన్న ఈ స్థానాన్ని దక్కించుకున్న పీకే.. బీజేపీకి గట్టి దెబ్బ కొట్టి చరిత్రాత్మక ఎన్నికల రంగ ప్రవేశం చేశారు. ఆ ఎన్నికల్లో మొత్తం 64,151 ఓట్లు సాధించిన పీకే.. బీజేపీకి చెందిన నీరజ్ కుమార్‌ను 19,324 ఓట్ల తేడాతో ఓడించారు.

బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ రాజ్యసభకు వెళ్లడంతో.. బంకీపూర్ అసెంబ్లీ సీటు ఖాళీ అయ్యింది. దీంతో ఆ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ ఎన్నికలో పోటీ చేసిన పీకే.. ఎవరూ ఊహించని రీతిలో విజయం ఢంకా మోగించి.. బిహార్ అసెంబ్లీలో అడుగుపెట్టారు.

## కేసీఆర్ విజన్‌లో భాగం సనత్‌నగర్ TIMS...




హైదరాబాద్, ఆగష్టు 17: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను ఉచితంగా అందించాలన్న సంకల్పంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆస్పత్రి సనత్‌నగర్ టిమ్స్. కేసీఆర్ హయాంలో అత్యాధునిక వైద్య సదుపాయాలతో రూపుదిద్దుకొన్న నేడు ప్రారంభం కానున్న నేపథ్యంలో సనత్ నగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సనత్‌నగర్ ప్రజలకు, తెలంగాణ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

గతంలో టిమ్స్ ముందు చేపట్టిన ఓ కార్యక్రమంలో బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో దిగిన ఫొటోను ఈ సందర్భంగా తలసాని షేర్ చేసుకున్నారు. సనత్‌నగర్ TIMS... ప్రారంభం తెలంగాణ ప్రజారోగ్య రంగంలో మరో మైలురాయి. కేసీఆర్ విజన్‌లో భాగంగా గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో దాదాపు పూర్తి చేసిన ఈ ఆసుపత్రి నేడు ప్రజలకు అందుబాటులోకి రావడం ఆనందంగా ఉందని తలసాని ట్వీట్ చేశారు.

## హైదరాబాద్‌లో దృష్టి మళ్లించి బంగారు ఆభరణాల చోరీ.. ఆరుగురి అరెస్ట్

హైదరాబాద్, ఆగస్టు 17: నగరంలో గత కొంత కాలంగా అమాయకుల దృష్టి మళ్లించి బంగారు ఆభరణాల చోరీలకు పాల్పడుతున్న ముఠా గుట్టును లంగర్‌హౌస్ పోలీసులు ఛేదించారు. ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి నుంచి భారీగా బంగారు ఆభరణాలు, నగదు, వాహనాలు, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిందితులు అమాయకులను టార్గెట్ చేసుకొని వారి దృష్టిని మళ్లించి విలువైన వస్తువులు, బంగారు ఆభరణాలను అపహరిస్తున్నారు. వరుసగా జరుగుతున్న చోరీలపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. సీసీటీవీ టీవీ ఫుటేజీలను పరిశీలించి, నిందితుల కదలికలను గుర్తించారు. ఆధారాలను సేకరించిన అనంతరం ఆరుగురిని అదుపులోకి తీసుకుని విచారించగా.. దృష్టి మళ్లించి చోరీలకు పాల్పడినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో సయ్యద్ అసద్, ఒమర్ ఖాన్, సయ్యద్ మొయిన్, అజర్ హుస్సేన్, మహ్మద్ ఇబ్రహీం, సయ్యద్ అబ్దుల్ మజీద్ ఉన్నారు.

అరెస్టైన నిందితుల నుంచి మొత్తం 13.5 తులాల బంగారు ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందులో నాలుగు బంగారు గాజులు, మూడు బంగారు గొలుసులు, ఒక లాకెట్, మూడు ఉంగరాలు ఉన్నాయి. వీటితో పాటు రూ.7.40 లక్షల నగదును కూడా స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. చోరీలకు ఉపయోగించినట్లు అనుమానిస్తున్న ఆటో, ఒక ద్విచక్ర వాహనం, ఆరు సెల్‌ఫోన్లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టైన నిందితుల్లో కొందరిపై గతంలోనే వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో షీటర్ కేసులు ఉన్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది.

## రంగారెడ్డి జిల్లా నార్సింగిలో రోడ్డు ప్రమాదం.. యువకుడి మృతి

రంగారెడ్డి, ఆగస్టు 17: రంగారెడ్డి జిల్లాలోని నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదం జరిగింది. నిన్న(ఆదివారం) రాత్రి అప్ప జంక్షన్ వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడిపోవడంతో బండ వికాస్ అనే యువకుడు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందాడు.

సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

జగిత్యాల ప్రాంతానికి చెందిన వికాస్.. బీటెక్ పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్నాడు. మృతుడు హైదరాబాద్‌లోని సన్‌సిటీలో మిత్రులతో కలిసి నివాసం ఉంటున్నాడు. రాత్రి బయటకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిన వికాస్... ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయాడు. ఈ ప్రమాదంపై నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

# రొమ్ము క్యాన్సర్ భూతం ముంగిట్లో మహిళా లోకం !

## (18 ఆగష్టు "ప్రపంచ రొమ్ము క్యాన్సర్ పరిశోధన దినోత్సవం" సందర్భంగా)

ప్రపంచవ్యాప్తంగా మహిళా లోకానికి రొమ్ము క్యాన్సర్ శాపంగా, ప్రాణాంతకంగా మారుతోంది. రొమ్ములో కణాజాలం నియంత్రణ లేకుండా పెరగడంతో ట్యూమర్లు లేదా గడ్డలు ఏర్పడి బ్రెస్ట్ క్యాన్సర్ రోగానికి దారి తీస్తుంది. 2022లో దాదాపు 2.3 మిలియన్ల ప్రపంచ మహిళల్లో రొమ్ము క్యాన్సర్ గుర్తించబడడం, 6.7 లక్షల మహిళలు ఆ ప్రమాదకర వ్యాధితో పోరాడి ప్రాణాలు వదలడం జరిగింది. పౌర సమాజంలోని తల్లులు, సోదరీమణులు, స్నేహితురాళ్లు, కూతుర్లు రొమ్ము క్యాన్సర్ బారిన పడకుండా పురుష సమాజం తగు జాగ్రత్తలు తీసుకుంటూ వారిలో వ్యాధి పట్ల అవగాహన పెంచాలి. వ్యాధి సోకిన మహిళలకు ఆత్మవిశ్వాసం, ధైర్యం నూరి పోయాలి. క్రమం తప్పకుండా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించాలి. వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను చెప్పాలి.

**ప్రపంచ రొమ్ము క్యాన్సర్ పరిశోధన దినోత్సవం-2026:**

అభివృద్ధి చెందిన దేశాల్లో రొమ్ము క్యాన్సర్ వ్యాధి నుంచి 90 శాతం, భారత్‌లో 66 శాతం, అల్పాదాయ దేశాల్లో 40 శాతం వరకు మహిళలు బయట పడడం జరుగుతోంది. వైద్య ఆరోగ్యశాఖలు ఇతర సంస్థల సమన్వయంతో రొమ్ము క్యాన్సర్ నుంచి మహిళలను రక్షించాలి. ప్రాణాంతకమైన రొమ్ము క్యాన్సర్ నిర్మూలన ప్రయత్నాల్లో భాగంగా పరిశోధనలు కొనసాగిస్తూ, ప్రాణాంతక వ్యాధిని కట్టడి చేయడం పట్ల ప్రజలకు అవసరమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రతి ఏట 18 ఆగష్టు రోజు "ప్రపంచ రొమ్ముక్యాన్సర్ పరిశోధన దినోత్సవం (వరల్డ్ బ్రెస్ట్ క్యాన్సర్ రీసెర్చ్ డే)" పాటించడం ఆనవాయితీగా మారిపోయింది. సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణ, తొలి దశలో గుర్తించడం, సరైన వైద్యం చేయించుకోవడం వల్ల రొమ్ము క్యాన్సర్‌ను పూర్తిగా నయం చేయడానికి అవకాశం ఉన్నది. రొమ్ము క్యాన్సర్‌ను ఎదుర్కోవడానికి, నిర్మూలించడానికి అవసరమైన అత్యాధునిక పరిశోధనలు చేయడం గూర్చి నొక్కి ప్రకటించడానికి ఈ వేదికలు ఉపయోగపడుతున్నాయి. ఈ వ్యాధి నిర్మూలన పరిశోధనలు చేయడానికి నిధుల కేటాయింపు, పరిశోధన ప్రయోగశాలలను నెలకొల్పడం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలను వినియోగించుకోవడం, రోగ నిర్ధారణలో స్పష్టత పెంచుకోవడం, మహిళలు స్వయంగా తేలికైన పరీక్షలు చేసుకుంటూ రొమ్ము క్యాన్సర్ గడ్డలను గుర్తించడం పట్ల అవగాహన పెంచడం, నూతన చికిత్స పద్ధతులను అమలులోకి తీసుకురావడం, రోగుల ప్రాణాలను కాపాడడం, పరిశోధకుల సేవలను గుర్తించడం, రోగుల సంరక్షకులకు జాగ్రత్తలు తెలియజేయడం, పరిశోధకుల ప్రయత్నాలను మద్దతు ఇవ్వడం కొనసాగాలి. రొమ్ము క్యాన్సర్ రోగ లక్షణాల్లో రొమ్ములో గడ్డలు ఏర్పడడాన్ని గుర్తించడం, కొత్త వైద్య చికిత్సలను ప్రోత్సహించడం నిరంతరాయంగా సాగిపోవాలి.

**రొమ్ము క్యాన్సర్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు:**

రొమ్ము క్యాన్సర్ బారిన పడకుండా వైద్యులు సూచించిన జీవనశైలి మార్పులు తప్పనిసరిగా చేసుకోవాలి. శరీర బరువును అదుపులో పెట్టుకోవడం, పోషకాహారం తీసుకోవడం, రోజు వ్యాయామం చేయడం, మద్యం/ఆల్కహాల్/పొగాకు లాంటి దురలవాట్లకు దూరంగా ఉండడం, శిశువులకు తల్లులు రొమ్ముపాలు పట్టించడం, తరుచుగా పరీక్షలు చేయించుకోవడం, తొలి దశలో గుర్తించి పూర్తిగా నయం చేయించుకోవడం లాంటి అంశాలను మహిళలతో పాటు పురుష సమాజం కూడా తెలుసుకొని మన కుటుంబాల్లోకి రొమ్ము క్యాన్సర్ రాకుండా తగు జాగ్రత్తలతో అడ్డుకట్ట వేద్దాం. రొమ్ము క్యాన్సర్‌తో ప్రాణాలు కోల్పోవడాన్ని తెలివిగా తప్పిద్దాం. రొమ్ము వాపు, రొమ్ము ఆకారం లేదా పరిమాణం మారడం, రొమ్ములోంచి రక్తం లాంటి ద్రవాలు కారడం, నిపుల్ లేదా చనుమొనలు మృదుత్వం మారడం లేదా నొప్పి రావడం లాంటివి అతి ముఖ్యమైనవని గమనించాలి. రొమ్ములో గడ్డలు ఏర్పడినట్లు గమనించిన మహిళలు వెంటనే వైద్య నిపుణులను సంప్రదించిన వెంటనే చికిత్స ప్రారంభించాలి. రొమ్ము క్యాన్సర్ ప్రచారంలో పింక్ రిబ్బన్లు ధరించి అంకితభావంతో ప్రాణాలు కాపాడే అమూల్య సేవలు అందించాలి.

వందల రకాల క్యాన్సర్లలో రొమ్ము క్యాన్సర్ ముప్పు అధికంగా మారుతుంది. పేదరికంతో పోరాడుతున్న అభాగ్య మహిళల్లో ఇలాంటి ప్రాణాంతక వ్యాధి గురించి అవగాహన లేదు. ఈ పరిస్థితుల్లో కుటుంబ పెద్దలు తమదైన శైలిలో లేదా నిపుణులతో అవగాహన పెంచాలి. చేతులు కాలక ముందే ఆకులు సిద్ధం చేసుకోవాలి. వ్యాధి రాకుండానే జాగ్రత్తలు తీసుకోవాలి. వ్యాధి వచ్చినా తొలి దశలోనే పరీక్షలు చేయించుకొని వైద్యాన్ని కొనసాగించాలి. వ్యాధి చికిత్స కన్న నివారణ మార్గాలే మిన్న అని నమ్మాలి.



-మధుపాలీ
9949700037

# డిజిటల్ ఫోరెన్సిక్స్, ఇంటెలిజెన్స్ విషయాలపై ఏర్పాటు చేసిన మూడో జాతీయ సమావేశం

న్యూ ఢిల్లీ, ఆగష్టు 17:కేంద్ర ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక విజ్ఞా?న మంత్రిత్వశాఖ (ఎమ్ఈఐటీవై) పరిధిలోని జాతీయ ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక విజ్ఞన సంస్థ (ఎన్ఐఈఎల్ఐటీ), 2026 ఆగష్టు 15న '2026 సంవత్సర సైబర్ కుస్తీ' కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇది జాతీయ సైబర్ భద్రత, కృత్రిమ మేధ (ఏఐ)లకు సంబంధించిన ఒక హ్యాకథాన్. సైబర్ భద్రత మూల్యాంకనం పట్ల మనుషులకున్న అవగాహనను, నిర్ణయాలను తీసుకునే సామర్థ్యాలను పరిశీలించడానికి, గుర్తించడానికి ఈ హ్యాకథాన్‌ను ఉద్దేశించారు.

ఈ హ్యాకథాన్‌ను ఎన్ఐఈఎల్ఐటీ డైరెక్టర్ జనరల్, ఎన్ఐఈఎల్ఐటీ డీమ్డ్ విశ్వవిద్యాలయ కులపతి ప్రొఫెసర్ (డాక్టర్) ఎమ్.ఎమ్. త్రిపాఠీ లాంఛనంగా ప్రారంభించారు. ఇది సైబర్ భద్రత, డిజిటల్ ఫోరెన్సిక్స్, ఇంటెలిజెన్స్ విషయాలపై ఏర్పాటు చేసిన మూడో జాతీయ సమావేశానికి ('ఎన్‌సీసీడీఎఫ్ఐ 2026') అధికారిక సమానాంతర టెక్నికల్ ట్రాక్‌గా ఉంటుంది. ఈ పోటీని జాతీయ భద్రత డేటాబేస్ (ఎన్ఎస్‌డీ)లో భాగంగా ఇన్ఫర్మేషన్ షేరింగ్, ఎనాలిసిస్ సెంటర్ (ఐఎస్ఏసీ ఫౌండేషన్) సహకారంతో నిర్వహిస్తున్నారు. దీనిలో 'సీఈఆర్‌టీ-ఐఎన్' జ్ఞాన భాగస్వామిగా పాల్గొంటోంది.

'2026 సంవత్సర సైబర్ కుస్తీ'కి నమోదుల ఘట్టాన్ని ఆగస్టు 15న మొదలుపెట్టారు. ఈ ప్రక్రియను ఈ ఏడాది సెప్టెంబరు 10 వరకూ అందుబాటులో ఉంచుతారు. దీనిలో పాల్గొనడం ఉచితం. ముగ్గురు సభ్యుల బృందాలతో పాటు స్వతంత్ర పరిశోధకులకు కూడా దీనిలో పాలుపంచుకోవడానికి అవకాశం ఉంటుంది.

కేవలం లోటుపాటులను గుర్తించడానికే కాకుండా, సరి అయిన నిర్ణయాలను తీసుకోవడం ప్రధానంగా సాగే హ్యాకథాన్

సైబర్‌భద్రతతో ముడిపడిన లోటుపాట్లను అన్వేషించడంపైన లేదా క్యాప్చర్ ది ఫ్లాగ్ (సీటీఎఫ్) సవాళ్లపైన దృష్టిని కేంద్రీకరించే సాధారణ పోటీలకు భిన్నంగా ఈ పోటీ ఉంటుంది. '2026 సంవత్సర సైబర్ కుస్తీ'ని.. దీనిలో పాల్గొనే వారికి సైబర్ భద్రతకు సంబంధించిన నిర్ణయాల్ని మూల్యాంకనం చేసే, వాటికి ప్రాధాన్య క్రమాన్ని సూచించే, ఆ నిర్ణయాలను రక్షించే సామర్థ్యాలు ఏమేరకు ఉన్నాయో పరీక్షించడానికి రూపొందించారు.

పోటీలో పాల్గొనే ప్రతి బృందానికీ ఒకే రకమైన, ఉద్దేశపూర్వకంగా అసంపూర్ణంగా వదిలిపెట్టిన 'భద్రత మూల్యాంకన ప్యాకేజీ'ని ఇస్తారు. దీనిలో కృత్రిమ మేధ సాయం తీసుకుని రూపొందించిన సమాచారం, స్టాటిక్ ఎనాలిసిస్ ఫలితాలు, డిపెండెన్సీ, సీక్రెట్ స్కాన్లు, ఆర్కిటెక్చర్ డాక్యుమెంటేషన్, సోర్స్ కోడ్‌లతో పాటు అప్లికేషన్ లాగ్స్ కలిసి ఉంటాయి.

నిజం కాని విషయాలను, మళ్లీ మళ్లీ ప్రస్తావించిన విషయాలను , కనుక్కున్న విషయాలను ప్యాకేజీలో చేరుస్తారు. కొన్ని వాస్తవిక బలహీనతలను కావాలనే వదిలేస్తారు. సరి అయిన, ప్రాధాన్య పూర్వక భద్రతా మూల్యాంకనాన్ని బృందాలు సమర్పించాల్సి ఉంటుంది. అంతేకాకుండా, తీసుకున్న నిర్ణయాలను అవి సమర్థించుకోవాలి. పోటీలో పాల్గొనే వారు వాస్తవిక అంశాలను గుర్తించినందుకే కాక, కనుక్కున్న విషయాల్లో నిజం కాని వాటిని సరైన పద్ధతిలో తోసిపుచ్చినందుకు కూడా వారికి పురస్కారాలను అందజేస్తారు.

ఈ సందర్భంగా ఎన్ఐఈఎల్ఐటీ డైరెక్టర్ జనరల్ ప్రొఫెసర్ (డాక్టర్) ఎమ్.ఎమ్. త్రిపాఠీ మాట్లాడుతూ, "భద్రతకు సంబంధించిన పనిలో అన్నింటి కన్నా కష్టమైన భాగం ప్రస్తుతం మార్పునకు లోనైంది. ఒక తరం వరకూ చూసినప్పుడు, సమస్యను గుర్తించడమే అన్నింటి కన్న కష్టమైన పనిగా ఉండేది. ప్రస్తుతం, ఏ బృందానికైనా సరే చదవడానికి సంబంధించి ఉన్న వేగంతో పోలిస్తే, యంత్రాలు చాలా ఎక్కువ వేగంతో ఫలితాల్ని అందించ గలుగుతున్నాయి. అయితే అవి కూడా ఏయే ఫలితాలు సిసలైనవో, ఏవి చాలా అవసరమైనవో, వేటిని ముందుగా సరిదిద్దాలో అనే విషయాలను భరోసా కలిగించేటట్లు సూచించలేకపోతున్నాయి. సరి అయిన నిర్ణయాన్ని తీసుకునే ఈ రకమైన సామర్థ్యాన్నే మన సంస్థలు అభివృద్ధిపరచాల్సి ఉంది. మరి ఈ విధమైన సామర్థ్యాన్ని పరిశీలించడమే ఈ పోటీ నిర్వహణ వెనుక ఉన్న ముఖ్యోద్దేశం" అని పేర్కొన్నారు.

ఉపకరణం ద్వారా రూపొందించిన సమాచారాన్ని అన్ని బృందాలకూ ఏక కాలంలో అందిస్తున్న నేపథ్యంలో, ఖరీదైన భద్రతా ఉపకరణాలతో కలిగే ప్రయోజనం వీలయినంత తక్కువగా ఉండేలా ఈ పోటీకి సంబంధించిన ఫార్మేట్‌ను నిర్దేశించారు. అంతేకాదు, పోటీలో పాల్గొనే వారు తమకు నచ్చిన ఏ కృత్రిమ మేధా సంబంధిత ఉపకరణాలను అయినా సరే, యథేచ్ఛగా ఉపయోగించుకోవచ్చు కూడా.

ప్రొఫెసర్ (డాక్టర్) ఎమ్.ఎమ్. త్రిపాఠీ మరిన్ని అంశాలను వెల్లడిస్తూ, "దేశంలో ఏ ప్రాంతానికి చెందిన కాలేజీ విద్యార్థి అయినా ఏ కార్పొరేట్ బృందంతో సమానంగా పోటీ పడవచ్చు. ఉద్దేశపూర్వకంగానే ఇలాంటి వెసులుబాటును కల్పించారు. మేం ఈ పోటీని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎందుకు మొదలుపెట్టామంటే, యంత్రాలు వేగంగా సత్తాను సమకూర్చుకుంటున్న ఈ కాలంలో స్వాతంత్ర్యానికి ఒక నిర్దిష్ట అర్థం ఉంది.. అది, మీకు ఇచ్చిన వస్తువును పరిశీలించే, దాంతో సమ్మతించకపోయే, అది ఎందుకు ఇలా ఉన్నదీ స్పష్టం చేసే ఆత్మవిశ్వాసాన్ని అందించాలనేదే''నని వివరించారు.

**'అఖండ', 'దంగల్', 'కేసరి' పేర్లతో మూడు దశలు**

'2026 సంవత్సర సైబర్ కుస్తీ'ని మూడు దశల్లో నిర్వహిస్తారు:

ఒకటో దశ 'అఖండ': ఈ రౌండును 2026 సెప్టెంబరు 15న ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు. దీనిలో పాల్గొన్న బృందాల్లో నుంచి 50 బృందాలు ముందంజ వేస్తాయి.

రెండో దశ 'దంగల్': ఈ రౌండును 2026 సెప్టెంబరు 24న ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు. దీనిలో పాల్గొన్న బృందాల్లో నుంచి 10 బృందాలను తుది రౌండులో పాల్గొనడానికిగాను ఎంపిక చేస్తారు.

ఆఖరి రౌండు 'కేసరి': ఈ రౌండును 2026 అక్టోబరు 9న న్యూఢిల్లీ లోని డాక్టర్ అంబేద్కర్ అంతర్జాతీయ కేంద్రంలో నిర్వహిస్తారు. తుది రౌండుకు ఎంపికైన పది బృందాలు 'ఎన్‌సీసీడీఎఫ్ఐ 2026' ప్రధాన వేదికపై తమ మూల్యాంకనాలను సమర్పించి, వాటిని సమర్థించుకోవడానికన్నా ముందు నిపుణుల పర్యవేక్షణలో పనిచేస్తాయి.

ఆఖరి రౌండు కొనసాగే క్రమంలో, బృందాల ప్రెజెంటేషన్లతో పాటు వాటి మూల్యాంకన సామగ్రికి సంబంధించిన ఆటోమేటెడ్ విశ్లేషణను కూడా చేపడతారు. దీంతో యంత్రం రూపొందించిన విశ్లేషణ, నిపుణులైన మానవుల అభిప్రాయాలు ఎక్కడెక్కడ ఒకే విధంగా ఉన్నాయో, ఎక్కడెక్కడ తేడాలు ఉన్నాయో పరిశీలించేందుకు ప్రతినిధులకు అవకాశం లభిస్తుంది.

గుర్తింపు, పురస్కారాలు

తుది రౌండులో పాల్గొన్న వారి మూల్యాంకనాన్ని ఎన్ఐఈఎల్ఐటీ, ఐఎస్ఏసీలు కలిసి ఏర్పాటు చేసిన ఒక ప్రతిష్ఠాత్మక న్యాయ సహాయక బృందం చేపడుతుంది. ఈ జూరీలో ప్రభుత్వం, పారిశ్రామిక రంగం, విద్యా రంగాలకు చెందిన సీనియర్ సైబర్‌భద్రత రంగ నిపుణులు సభ్యులుగా ఉంటారు. వారిలో జాతీయ భద్రత డేటాబేస్ (ఎన్ఎస్‌డీ) గుర్తింపును పొందిన జాతీయ సైబర్ భద్రత పండితులు కూడా ఉంటారు.

విజేతగా నిలిచిన బృందానికి "సైబర్ కేసరి 2026" పురస్కారాన్ని ప్రదానం చేస్తారు. సాంప్రదాయిక గదను కూడా అందిస్తారు. రన్నర్స్-అప్ బృందాలకు ''రుస్తుమ్'', ''పహిల్వాన్'' బిరుదులతో సత్కరిస్తారు.

ఒకటో రౌండులో పాల్గొన్న వారికి భాగస్వామ్య ధ్రువపత్రంతో పాటు వ్యక్తిగత స్కోర్‌కార్డును అందజేస్తారు. ఒకటో రౌండు నుంచి ముందుకు వెళ్లిన వారికి ఎన్ఎస్‌డీ రికగ్నిషన్ క్రెడిట్స్‌ను ఇస్తారు. విషయాలను తెలియజేస్తానే సరికాని సమాధానాన్ని ఇచ్చిన వారికి కూడా ఒక ప్రత్యేక పురస్కారాన్ని అందిస్తారు. ఈ క్రమంలో.. తర్కాన్ని స్పష్టంగా అర్థం చేయించిన, నేర్చుకోవడానికి సహాయపడే సమాధానాన్ని సూచించిన వారిని సన్మానిస్తారన్నమాట.

నియంత్రణతో కూడిన, సురక్షిత పోటీ వాతావరణం

'2026 సంవత్సర సైబర్ కుస్తీ'లోని అన్ని కార్యకలాపాలను నిర్వాహకులు అందుబాటులో ఉంచిన నియంత్రిత వాతావరణంలో నిర్వహిస్తారు. పోటీలో ఏ దశలో నయినా పోటీలో పాల్గొన్న వారికి లైవ్ సిస్టమ్ గాని, మూడో పక్షం లేదా సార్వజనిక మౌలిక సదుపాయాల సాయాన్ని తీసుకోవాల్సిందిగా పురమాయించరు.. అలాంటి పని చేయడానికి అనుమతించరు.

'ఎన్‌సీసీడీఎఫ్ఐ 2026'ను గురించి

సైబర్ భద్రత, డిజిటల్ ఫోరెన్సిక్స్, ఇంటెలిజెన్స్ విషయాలపై ఏర్పాటు చేసిన మూడో జాతీయ సమావేశం ('ఎన్‌సీసీడీఎఫ్ఐ 2026') అనేక విషయాలకు సంబంధించిన వేదిక. ఇది ప్రభుత్వాన్నీ, చట్టాన్ని అమలుపరిచే ఏజెన్సీలనూ, న్యాయ వ్యవస్థనూ, పారిశ్రామిక రంగాన్నీ, విద్యారంగాన్నీ, పరిశోధకులనూ, విద్యార్థులనూ ఒక చోటుకు తీసుకువస్తుంది. ఎన్‌సీసీడీఎఫ్ఐ మూడో సంచికను ఈ సంవత్సరంలో అక్టోబరు 9, 10 తేదీల్లో న్యూఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ అంతర్జాతీయ కేంద్రంలో ఎన్ఐఈఎల్ఐటీ నిర్వహించనుంది.

'ఎన్ఐఈఎల్ఐటీ'ని గురించి

కేంద్ర ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక విజ్ఞా?న మంత్రిత్వశాఖ (ఎమ్ఈఐటీవై) పరిధిలో పనిచేస్తున్న స్వతంత్ర ప్రతిపత్తి గల శాస్త్రీయ సంస్థే జాతీయ ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక విజ్ఞాన సంస్థ (ఎన్ఐఈఎల్ఐటీ). ఇది నైపుణ్యాభివృద్ధి, డిజిటల్ సాధికారత రంగంలో అగ్రగామి సంస్థ.

56 ఎన్ఐఈఎల్ఐటీ కేంద్రాలు, 700 కన్నా ఎక్కువ అధీకృత సంస్థలతోనూ, 8,000కు పైగా ఫెసిలిటేషన్ కేంద్రాలతోనూ ఎలక్ట్రానిక్స్, సమాచార, కమ్యూనికేషన్స్ సాంకేతికత (ఈ అండ్ ఐసీటీ) రంగంలో కొత్త సాంకేతికతలలో లక్షల కొద్దీ విద్యార్థులు నైపుణ్యాన్ని సాధించుకోవడానికి ఎన్ఐఈఎల్ఐటీ దోహదపడి, వారికి ధ్రువపత్రాలను ఇచ్చింది.

# ప్రభుత్వంతో పాటు పార్టీని బలోపేతం చేయండి..



ఆదిలాబాద్, ఆగష్టు 17: కాంగ్రెస్‌లోని నేతలు వర్గ విభేదాలను విడనాడి ప్రభుత్వాన్ని, పార్టీని బలోపేతం చేసే దిశగా కలిసి నడవాలని ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ పిలుపునిచ్చారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ కేంద్రంలో ఆదిలాబాద్, కుమ్రం భీం జిల్లాలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ రాజకీయ సలహా కమిటీ సమావేశం జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి సచిన్ సావంత్ మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా సవరణలో తదుపరి దశ ప్రక్రియలో బూత్ స్థాయి ఏజెంట్లు ఇంటింటికీ వెళ్లి ఓటర్లు జాబితా నుంచి తొలగిపోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

ముఖ్యంగా కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ రెండో దశ కార్యాచరణ ప్రణాళికపై నేతలు పకడ్బందీగా వ్యవహరించాలని అన్నారు. పట్టణ, డివిజన్, మండల కమిటీల నియామకాలను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. బూత్ స్థాయి ఏజెంట్-2 కార్యకలాపాలను పర్యవేక్షిస్తూ కాంగ్రెస్ పార్టీ నేతలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని సచిన్ సావంత్ అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం ద్వారా పార్టీ మరింత బలోపేతమవుతుందని పేర్కొన్నారు.

పార్టీ కోసం పనిచేసే వారికి సముచిత గుర్తింపు కల్పిస్తామని సచిన్ సావంత్ తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ కోసం జెండా పట్టుకుని పనిచేస్తున్న కార్యకర్తలు, నాయుకులకు ప్రభుత్వంలోనూ, పార్టీలోనూ తగిన గుర్తింపు ఇస్తామని చెప్పారు. గ్రూపు విభేదాలను పక్కనపెట్టి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పూర్తయ్యే వరకు పార్టీ శ్రేణులు, బూత్ స్థాయి ఏజెంట్లు ఇంటింటికీ వెళ్లాలని సూచించారు. ఓటర్లు జాబితా నుంచి తప్పిపోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.

పేద వర్గాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రానున్న ఎన్నికల్లో అన్ని స్థానాలను గెలిచేలా సమన్వయంతో పనిచేయాలని, పార్టీ కోసం కష్టపడేవారికి పదవులు దక్కుతాయని మంత్రి తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయ నిర్మాణానికి ఎకరం భూమి కేటాయించినందుకు జిల్లా అధ్యక్షుడు నరేష్ జాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు ఖాళీగా ఉన్న పదవులను సీనియర్లతో భర్తీ చేయాలని కోరారు.

పలుచోట్ల పార్టీ శ్రేణులు అసంతృప్తితో ఉన్నాయని, వారికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు డా. నరేష్ జాదవ్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మెల్యే వెడమ బొజ్జు, మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి, మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ ఎంపీ సోయం బాపురావు, అసెంబ్లీ ఇన్‌చార్జిలు కంది శ్రీనివాస్ రెడ్డి, ఆడే గజానంద్, మాజీ పీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, నాయకులు సాజిద్ ఖాన్, శ్యాం నాయక్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నరసయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనుష సతీష్, అడ్డి బోజా రెడ్డి, గణేష్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాగోబా సన్నిధిలో ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేక పూజలు

-నాగుల పంచమికి భారీగా తరలివచ్చిన ఆదివాసీ భక్తులు



ఆదిలాబాద్, ఆగష్టు 17:నాగుల పంచమి పండుగ సందర్భంగా ఆదివాసుల ఇలవేల్పు కేస్లాపూర్ నాగోబా సన్నిధిలో సోమవారం ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి ఆదివాసులు నాగోబాను దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తుల రద్దీ దృష్ట్యా జిల్లా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. తొలుత ఆలయ ధర్మకర్తలు, కమిటీ సభ్యులు ఆదివాసీ సంప్రదాయ పద్ధతిలో ఎస్పీ అఖిల్ మహాజన్‌కు స్వాగతం పలికారు. ఎస్పీ అఖిల్ మహాజన్, ఉట్నూరు ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే ఆలయంలో తలకు తలపాగా చుట్టుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎస్పీ అఖిల్ మహాజన్, ఉట్నూరు ఏఎస్పీని శాలువాలతో సత్కరించారు. అనంతరం జాతరలో బందోబస్తు నిర్వహిస్తున్న అధికారులతో కలిసి ఎస్పీ పర్యటించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. బందోబస్తు సిబ్బంది, భక్తులు పూర్తిగా వెళ్లిపోయే వరకు సిబ్బంది అక్కడే ఉండాలని సూచించారు. అత్యవసర సమయంలో సహాయం కోసం డయల్ 100 లేదా 112కు సంప్రదించాలని భక్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూరు ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే ఐపీఎస్, ఉట్నూర్ సీఐ ఎం. ప్రసాద్, ఇంద్రవెల్లి ఎస్ఐ సాయన్న, ఎస్ఐ విక్రమ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# '2026 సంవత్సర సైబర్ కుస్తీ'ని ప్రారంభించిన ఎన్ఐఈఎల్ఐటీ...

న్యూఢిల్లీ, ఆగస్టు 17:కేంద్ర ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక విజ్ఞా?న మంత్రిత్వశాఖ (ఎమ్ఈఐటీవై) పరిధిలోని జాతీయ ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక విజన సంస్థ (ఎన్ఐఈఎల్ఐటీ), 2026 ఆగస్టు 15న '2026 సంవత్సర సైబర్ కుస్తీ' కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇది జాతీయ సైబర్ భద్రత, కృత్రిమ మేధ (ఏఐ)లకు సంబంధించిన ఒక హ్యాకథాన్. సైబర్ భద్రత మూల్యాంకనం పట్ల మనుషులకున్న అవగాహనను, నిర్ణయాలను తీసుకునే సామర్థ్యాలను పరిశీలించడానికి, గుర్తించడానికి ఈ హ్యాకథాన్‌ను ఉద్దేశించారు.

ఈ హ్యాకథాన్‌ను ఎన్ఐఈఎల్ఐటీ డైరెక్టర్ జనరల్, ఎన్ఐఈఎల్ఐటీ డీమ్డ్ విశ్వవిద్యాలయ కులపతి ప్రొఫెసర్ (డాక్టర్) ఎమ్.ఎమ్. త్రిపాఠీ లాంఛనంగా ప్రారంభించారు. ఇది సైబర్ భద్రత, డిజిటల్ ఫోరెన్సిక్స్, ఇంటెలిజెన్స్ విషయాలపై ఏర్పాటు చేసిన మూడో జాతీయ సమావేశానికి ('ఎన్‌సీసీడీఎఫ్ఐ 2026') అధికారిక సమానాంతర టెక్నికల్ ట్రాక్‌గా ఉంటుంది. ఈ పోటీని జాతీయ భద్రత డేటాబేస్ (ఎన్ఎస్‌డీ)లో భాగంగా ఇన్ఫర్మేషన్ షేరింగ్, ఎనాలిసిస్ సెంటర్ (ఐఎస్ఏసీ ఫౌండేషన్) సహకారంతో నిర్వహిస్తున్నారు. దీనిలో 'సీఈఆర్‌టీ-ఐఎన్' జ్ఞన భాగస్వామిగా పాల్గొంటోంది.

'2026 సంవత్సర సైబర్ కుస్తీ'కి నమోదుల ఘట్టాన్ని ఆగస్టు 15న మొదలుపెట్టారు. ఈ ప్రక్రియను ఈ ఏడాది సెప్టెంబరు 10 వరకూ అందుబాటులో ఉంచుతారు. దీనిలో పాల్గొనడం ఉచితం. ముగ్గురు సభ్యుల బృందాలతో పాటు స్వతంత్ర పరిశోధకులకు కూడా దీనిలో పాలుపంచుకోవడానికి అవకాశం ఉంటుంది.

కేవలం లోటుపాటులను గుర్తించడానికే కాకుండా, సరి అయిన నిర్ణయాలను తీసుకోవడం ప్రధానంగా సాగే హ్యాకథాన్

సైబర్‌భద్రతతో ముడిపడిన లోటుపాట్లను అన్వేషించడంపైన లేదా క్యాప్చర్ ది ఫ్లాగ్ (సీటీఎఫ్) సవాళ్లపైన దృష్టిని కేంద్రీకరించే సాధారణ పోటీలకు భిన్నంగా ఈ పోటీ ఉంటుంది. '2026 సంవత్సర సైబర్ కుస్తీ'ని.. దీనిలో పాల్గొనే వారికి సైబర్ భద్రతకు సంబంధించిన నిర్ణయాల్ని మూల్యాంకనం చేసే, వాటికి ప్రాధాన్య క్రమాన్ని సూచించే, ఆ నిర్ణయాలను రక్షించే సామర్థ్యాలు ఏమేరకు ఉన్నాయో పరీక్షించడానికి రూపొందించారు.

పోటీలో పాల్గొనే ప్రతి బృందానికీ ఒకే రకమైన, ఉద్దేశపూర్వకంగా అసంపూర్ణంగా వదిలిపెట్టిన 'భద్రత మూల్యాంకన ప్యాకేజీ'ని ఇస్తారు. దీనిలో కృత్రిమ మేధ సాయం తీసుకుని రూపొందించిన సమాచారం, స్టాటిక్ ఎనాలిసిస్ ఫలితాలు, డిపెండెన్సీ, సీక్రెట్ స్కాన్లు, ఆర్కిటెక్చర్ డాక్యుమెంటేషన్, సోర్స్ కోడ్‌లతో పాటు అప్లికేషన్ లాగ్స్ కలిసి ఉంటాయి.

నిజం కాని విషయాలను, మళ్లీ మళ్లీ ప్రస్తావించిన విషయాలను , కనుక్కున్న విషయాలను ప్యాకేజీలో చేరుస్తారు. కొన్ని వాస్తవిక బలహీనతలను కావాలనే వదిలేస్తారు. సరి అయిన, ప్రాధాన్య పూర్వక భద్రతా మూల్యాంకనాన్ని బృందాలు సమర్పించాల్సి ఉంటుంది. అంతేకాకుండా, తీసుకున్న నిర్ణయాలను అవి సమర్థించుకోవాలి. పోటీలో పాల్గొనే వారు వాస్తవిక అంశాలను గుర్తించినందుకే కాక, కనుక్కున్న విషయాల్లో నిజం కాని వాటిని సరైన పద్ధతిలో తోసిపుచ్చినందుకు కూడా వారికి పురస్కారాలను అందజేస్తారు.

ఈ సందర్భంగా ఎన్ఐఈఎల్ఐటీ డైరెక్టర్ జనరల్ ప్రొఫెసర్ (డాక్టర్) ఎమ్.ఎమ్. త్రిపాఠీ మాట్లాడుతూ, ''భద్రతకు సంబంధించిన పనిలో అన్నింటి కన్నా కష్టమైన భాగం ప్రస్తుతం మార్పునకు లోనైంది. ఒక తరం వరకూ చూసినప్పుడు, సమస్యను గుర్తించడమే అన్నింటి కన్న కష్టమైన పనిగా ఉండేది. ప్రస్తుతం, ఏ బృందానికైనా సరే చదవడానికి సంబంధించి ఉన్న వేగంతో పోలిస్తే, యంత్రాలు చాలా ఎక్కువ వేగంతో ఫలితాల్ని అందించ గలుగుతున్నాయి. అయితే అవి కూడా ఏయే ఫలితాలు సిసలైనవో, ఏవి చాలా అవసరమైనవో, వేటిని ముందుగా సరిదిద్దాలో అనే విషయాలను భరోసా కలిగించేటట్లు సూచించలేకపోతున్నాయి. సరి అయిన నిర్ణయాన్ని తీసుకునే ఈ రకమైన సామర్థ్యాన్నే మన సంస్థలు అభివృద్ధిపరచాల్సి ఉంది. మరి ఈ విధమైన సామర్థ్యాన్ని పరిశీలించడమే ఈ పోటీ నిర్వహణ వెనుక ఉన్న ముఖ్యోద్దేశం" అని పేర్కొన్నారు.

ఉపకరణం ద్వారా రూపొందించిన సమాచారాన్ని అన్ని బృందాలకూ ఏక కాలంలో అందిస్తున్న నేపథ్యంలో, ఖరీదైన భద్రతా ఉపకరణాలతో కలిగే ప్రయోజనం వీలయినంత తక్కువగా ఉండేలా ఈ పోటీకి సంబంధించిన ఫార్మేట్‌ను నిర్దేశించారు. అంతేకాదు, పోటీలో పాల్గొనే వారు తమకు నచ్చిన ఏ కృత్రిమ మేధా సంబంధిత ఉపకరణాలను అయినా సరే, యథేచ్ఛగా ఉపయోగించుకోవచ్చు కూడా.

ప్రొఫెసర్ (డాక్టర్) ఎమ్.ఎమ్. త్రిపాఠీ మరిన్ని అంశాలను వెల్లడిస్తూ, "దేశంలో ఏ ప్రాంతానికి చెందిన కాలేజీ విద్యార్థి అయినా ఏ కార్పొరేట్ బృందంతో సమానంగా పోటీ పడవచ్చు. ఉద్దేశపూర్వకంగానే ఇలాంటి వెసులుబాటును కల్పించారు. మేం ఈ పోటీని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎందుకు మొదలుపెట్టామంటే, యంత్రాలు వేగంగా సత్తాను సమకూర్చుకుంటున్న ఈ కాలంలో స్వాతంత్ర్యానికి ఒక నిర్దిష్ట అర్థం ఉంది.. అది, మీకు ఇచ్చిన వస్తువును పరిశీలించే, దాంతో సమ్మతించకపోయే, అది ఎందుకు ఇలా ఉన్నదీ స్పష్టం చేసే ఆత్మవిశ్వాసాన్ని అందించాలనేదే"నని వివరించారు.

ఆఖరి రౌండు కొనసాగే క్రమంలో, బృందాల ప్రెజెంటేషన్లతో పాటు వాటి మూల్యాంకన సామగ్రికి సంబంధించిన ఆటోమేటెడ్ విశ్లేషణను కూడా చేపడతారు. దీంతో యంత్రం రూపొందించిన విశ్లేషణ, నిపుణులైన మానవుల అభిప్రాయాలు ఎక్కడెక్కడ ఒకే విధంగా ఉన్నాయో, ఎక్కడెక్కడ తేడాలు ఉన్నాయో పరిశీలించేందుకు ప్రతినిధులకు అవకాశం లభిస్తుంది.

గుర్తింపు, పురస్కారాలు

తుది రౌండులో పాల్గొన్న వారి మూల్యాంకనాన్ని ఎన్ఐఈఎల్ఐటీ, ఐఎస్ఏసీలు కలిసి ఏర్పాటు చేసిన ఒక ప్రతిష్ఠాత్మక న్యాయ సహాయక బృందం చేపడుతుంది. ఈ జ్యూరీలో ప్రభుత్వం, పారిశ్రామిక రంగం, విద్యా రంగాలకు చెందిన సీనియర్ సైబర్‌భద్రత రంగ నిపుణులు సభ్యులుగా ఉంటారు. వారిలో జాతీయ భద్రత డేటాబేస్ (ఎన్ఎస్‌డీ) గుర్తింపును పొందిన జాతీయ సైబర్ భద్రత పండితులు కూడా ఉంటారు.

విజేతగా నిలిచిన బృందానికి "సైబర్ కేసరి 2026" పురస్కారాన్ని ప్రదానం చేస్తారు. సాంప్రదాయిక గదను కూడా అందిస్తారు. రన్నర్స్-అప్ బృందాలకు ''రుస్తుమ్'', ''పహిల్వాన్'' బిరుదులతో సత్కరిస్తారు.

ఒకటో రౌండులో పాల్గొన్న వారికి భాగస్వామ్య ధ్రువపత్రంతో పాటు వ్యక్తిగత స్కోర్‌కార్డును అందజేస్తారు. ఒకటో రౌండు నుంచి ముందుకు వెళ్లిన వారికి ఎన్ఎస్‌డీ రికగ్నిషన్ క్రెడిట్స్‌ను ఇస్తారు. విషయాలను తెలియజేస్తూనే సరికాని సమాధానాన్ని ఇచ్చిన వారికి కూడా ఒక ప్రత్యేక పురస్కారాన్ని అందిస్తారు. ఈ క్రమంలో.. తర్కాన్ని స్పష్టంగా అర్థం చేయించిన, నేర్చుకోవడానికి సహాయపడే సమాధానాన్ని సూచించిన వారిని సన్మానిస్తారన్నమాట.

### నియంత్రణతో కూడిన, సురక్షిత పోటీ వాతావరణం

'2026 సంవత్సర సైబర్ కుస్తీ'లోని అన్ని కార్యకలాపాలను నిర్వాహకులు అందుబాటులో ఉంచిన నియంత్రిత వాతావరణంలో నిర్వహిస్తారు. పోటీలో ఏ దశలో నయినా పోటీలో పాల్గొన్న వారికి లైవ్ సిస్టమ్ గాని, మూడో పక్షం లేదా సార్వజనిక మౌలిక సదుపాయాల సాయాన్ని తీసుకోవాల్సిందిగా పురమాయించరు.. అలాంటి పని చేయడానికి అనుమతించరు.

'ఎన్‌సీసీడీఎఫ్ఐ 2026'ను గురించి

సైబర్ భద్రత, డిజిటల్ ఫోరెన్సిక్స్, ఇంటెలిజెన్స్ విషయాలపై ఏర్పాటు చేసిన మూడో జాతీయ సమావేశం ('ఎన్‌సీసీడీఎఫ్ఐ 2026') అనేక విషయాలకు సంబంధించిన వేదిక. ఇది ప్రభుత్వాన్నీ, చట్టాన్ని అమలుపరిచే ఏజెన్సీలనూ, న్యాయ వ్యవస్థనూ, పారిశ్రామిక రంగాన్నీ, విద్యారంగాన్నీ, పరిశోధకులనూ, విద్యార్థులనూ ఒక చోటుకు తీసుకువస్తుంది. ఎన్‌సీసీడీఎఫ్ఐ మూడో సంచికను ఈ సంవత్సరంలో అక్టోబరు 9, 10 తేదీల్లో న్యూఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ అంతర్జాతీయ కేంద్రంలో ఎన్ఐఈఎల్ఐటీ నిర్వహించనుంది.

'ఎన్ఐఈఎల్ఐటీ'ని గురించి

కేంద్ర ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక విజన మంత్రిత్వశాఖ (ఎమ్ఈఐటీవై) పరిధిలో పనిచేస్తున్న స్వతంత్ర ప్రతిపత్తి గల శాస్త్రీయ సంస్థే జాతీయ ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక విజ్ఞాన సంస్థ (ఎన్ఐఈఎల్ఐటీ). ఇది నైపుణ్యాభివృద్ధి, డిజిటల్ సాధికారత రంగంలో అగ్రగామి సంస్థ.

56 ఎన్ఐఈఎల్ఐటీ కేంద్రాలు, 700 కన్నా ఎక్కువ అధీకృత సంస్థలతోనూ, 8,000కు పైగా ఫెసిలిటేషన్ కేంద్రాలతోనూ ఎలక్ట్రానిక్స్, సమాచార, కమ్యూనికేషన్స్ సాంకేతికత (ఈ అండ్ ఐసీటీ) రంగంలో కొత్త సాంకేతికతలలో లక్షల కొద్దీ విద్యార్థులు నైపుణ్యాన్ని సాధించుకోవడానికి ఎన్ఐఈఎల్ఐటీ దోహదపడి, వారికి ధ్రువపత్రాలను ఇచ్చింది.

విద్యామంత్రిత్వశాఖ ఎన్ఐఈఎల్ఐటీకి విశిష్ట కేటగిరీలో "డీమ్డ్ టు బి యూనివర్సిటీ" హోదాను ప్రదానం చేసింది. ఎన్ఐఈఎల్ఐటీ ప్రధాన కేంపస్ పంజాబ్‌లోని రోపడ్‌లో ఉంది. ఎన్ఐఈఎల్ఐటీకి చెందిన పదకొండు భాగాల క్యాంపసులను ఐజ్వాల్, అగర్తల, కాలికట్, ఛత్రపతి సంభాజీనగర్, గోరఖ్‌పూర్, ఇంఫాల్, ఇటానగర్, అజ్మీర్, కోహిమా, పాట్నా, శ్రీనగర్‌లలో ఏర్పాటు చేశారు. ఎలక్ట్రానిక్స్, సమాచార, కమ్యూనికేషన్స్ సాంకేతికత (ఈ అండ్ ఐసీటీ) రంగంలో డిజిటల్ సాంకేతికతలను సద్వినియోగపరుచుకొని ఉన్నత విద్యలో విప్లవాత్మక మార్పులను తీసుకురావాలన్నదే ఎన్ఐఈఎల్ఐటీ ధ్యేయం.

ఐఎన్ఏసీ ఫౌండేషన్, జాతీయ భద్రతా డేటాబేస్‌లను గురించి –

ఇన్ఫర్మేషన్ షేరింగ్, ఎనాలిసిస్ సెంటర్ (ఐఎస్ఏసీ ఫౌండేషన్): ఇది భారత్‌లో 8వ సెక్షన్‌లో భాగంగా నమోదై కార్యకలాపాలున నిర్వహిస్తున్న సంస్థ. లాభాపేక్ష లేకుండా పనిచేస్తోందీ సైబర్ భద్రతా ఫౌండేషన్. ప్రధానంగా సైబర్ భద్రత, కృత్రిమ మేధ (ఏఐ), వృత్తిరీత్యా నైతిక ప్రమాణాల రంగాలపై ఈ ఫౌండేషన్ తన దృష్టిని కేంద్రీకరిస్తోంది.

జాతీయ భద్రతా డేటాబేస్ (ఎన్ఎస్‌డీ): ఇది సమాచార భద్రత రంగంలో నిమగ్నమైన వృత్తినిపుణులను గుర్తించి, వారికి ధ్రువపత్రాలను అందించేందుకు ఉద్దేశించిన కార్యక్రమం.

సీఈఆర్‌టీ ఐఎన్: ఇది కేంద్ర ప్రభుత్వానికి చెందిన జ్ఞన భాగస్వామ్య సంస్థ.

# నీట్ లాంగ్ టర్మ్ ఉచిత కోచింగ్‌కు దరఖాస్తుల ఆహ్వానం

కరీంనగర్, ఆగస్టు 17:తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే లాంగ్‌టర్మ్ నీట్ శిక్షణకు అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పెద్దపల్లి జిల్లా సాంఘిక సంక్షేమ గురుకులాల సమన్వయ అధికారి ఊటూరి శ్రీనాథ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలురు, బాలికలకు వంద చొప్పున సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని టీజీఎన్‌డబ్ల్యూఆర్ ఫౌండేషన్ సీవోఈ చిలుకూరులో బాలురకు, మహేంద్రహిల్స్ ఫౌండేషన్ సీవోఈలో బాలికలకు ఉచిత నీట్ శిక్షణ అందించనున్నట్లు తెలిపారు.

2025-26 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ బైపీసీ ఉత్తీర్ణులై, నీట్?2026 పరీక్ష రాసిన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ కేటగిరీల విద్యార్థులు ఈ శిక్షణకు అర్హులని వివరించారు. అర్హులైన విద్యార్థులు ఈ నెల 22లోగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల అధికారిక వెబ్‌సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

-దరఖాస్తు చేసుకునేందుకు ఎలాంటి రుసుము అవసరం లేదని తెలిపారు. దరఖాస్తు అనంతరం అవసరమైన ధ్రువపత్రాలను జతచేసి, దరఖాస్తు పత్రాన్ని పెద్దపల్లి జిల్లా డీసీవో కేంద్రం అయిన మంథని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలో పనివేళల్లో అందజేయాలని సూచించారు. ఈ నెల 22 లోగా సంబంధిత వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# రాగినేడులో ఘనంగా నాగుల పంచమి వేడుకలు



కరీంనగర్, ఆగస్టు 17: మండలంలోని రాగినేడు గ్రామంలో వెలసిన శ్రీ స్వయంభు నాగలింగేశ్వరస్వామి ఆలయంలో నాగుల పంచమి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. పర్వదినాన్ని పురస్కరించుకుని సమీప గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. స్వామివారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి ప్రత్యేక ం ు ్రదా బి. ేష క ం, పంచామృతాభిషేకం నిర్వహించి అనంతరం విశేష అలంకరణ చేశారు. భక్తులు 'ఓం నమః శివాయ' నామస్మరణతో స్వామివారిని దర్శించుకుని పాలు, పండ్లు సమర్పించారు. ఆలయ పరిసరాల్లోని నాగుల పుట్ట వద్ద దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో ఆలయ పరిసరాలు శివనామస్మరణతో మార్మోగాయి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రాగినేడు గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# భూపాలపల్లిలో రవితేజ కుటుంబంపై దాడి..

-ఇంట్లో ఫర్నిచర్ ధ్వంసం

-కులం పేరుతో దూషించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలి:

## -మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

## -నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి..

## -బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందించాలి



కరీంనగర్, ఆగస్టు 17:జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో జర్నలిస్టు రవితేజపై జరిగిన దాడిని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తీవ్రంగా ఖండించారు. రవితేజపై దాడి చేయడంతో పాటు ఆయన భార్యపై దాడి చేయడం, ఇంట్లోని ఫర్నిచర్, గృహోపకరణాలను ధ్వంసం చేయడం, కులం పేరుతో దూషించారన్న ఆరోపణలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా జనంల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రవితేజను పరామర్శించిన అనంతరం గండ్ర వెంకటరమణారెడ్డి మీడియాతో మాట్లాడారు.

జర్నలిస్టుపై దాడి ప్రజాస్వామ్యంపై దాడే

విధి నిర్వహణలో భాగంగా భూ వివాదానికి సంబంధించిన కథనాలను ప్రసారం చేసినందుకే రవితేజను లక్ష్యంగా చేసుకున్నారని గండ్ర ఆరోపించారు. రాత్రి సమయంలో ఆయన ఇంటికి వెళ్లి తలుపు తట్టి లేపి దాడి చేయడం అత్యంత దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. జర్నలిస్టులపై దాడులను కేవలం వ్యక్తిగత దాడులుగా చూడకూడదని, అవి ప్రజాస్వామ్యంపై దాడులుగా పరిగణించాలని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు పూర్తయిన సందర్భంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించిన మరుసటి రోజే జర్నలిస్టుపై ఇలాంటి దాడి జరగడం దురదృష్టకరమని గండ్ర వ్యాఖ్యానించారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు పెట్టాలి

రవితేజ ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో కులం పేరుతో దూషించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని గండ్ర వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన వారిని గుర్తించి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని కోరారు. పోలీసులు ఈ ఘటనపై ప్రేక్షక పాత్ర పోషించకుండా, ఫిర్యాదులోని అంశాలను పూర్తిస్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు.

అధికార పార్టీ అండ ఉందనే ధీమాతోనేనా..

అధికార పార్టీ నాయకుల అండదండలు ఉన్నాయనే ధీమాతో కొందరు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని గండ్ర ఆరోపించారు.

చిట్యాల మండలంలో ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా నియంతృత్వ ధోరణి కనిపిస్తోందని అన్నారు. గతంలోనూ జర్నలిస్టులను బెదిరించిన ఘటనలు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. జర్నలిస్టులపై దాడులు, బెదిరింపులు పునరావృతం కాకుండా పోలీసులు కఠినంగా వ్యవహరించాలని ఆయన కోరారు.

దాడి ఘటనలో రవితేజ కుటుంబానికి చెందిన గృహోపకరణాలు, ఫర్నిచర్ ధ్వంసమైనందున బాధిత కుటుంబానికి తగిన నష్టపరిహారం అందించాలని గండ్ర డిమాండ్ చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ జర్నలిజం వృత్తిని కొనసాగిస్తున్న రవితేజకు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. తన వంతుగా రవితేజ కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు గండ్ర వెంకటరమణారెడ్డి తెలిపారు. ఇతరులు కూడా బాధిత కుటుంబానికి తమవంతు సహాకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# శాంతినగర్ విద్యార్థులకు కెనరా బ్యాంక్ మెరిట్ స్కాలర్‌షిప్

ఖమ్మం, ఆగస్టు 17:స్థానిక శాంతినగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కెనరా బ్యాంక్ మమతా బ్రాంచ్ అధికారులు మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందజేశారు. పాఠశాలలో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థినుల్లో ప్రతి తరగతిలో మెరిట్‌లో నిలిచిన ఒక్కొక్కరికి స్కాలర్‌షిప్‌లు మంజూరు చేసి అందజేశారు. 5వ తరగతి విద్యార్థిని జ్ఞానేశ్వరి కూచావల్లాల్ స్కూల్, 6వ తరగతి నుంచి శివగామి నీదేవి, 7వ తరగతి నుంచి కె. ఆలివ్‌లకు రూ.3 వేల చొప్పున స్కాలర్‌షిప్‌లు అందజేశారు.

8వ తరగతి నుంచి సహస్ర, 9వ తరగతి నుంచి ఆర్. మహి, 10వ తరగతి నుంచి కె. సమంతకు రూ.5 వేల చొప్పున మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందజేశారు. విద్యార్థినుల ఉన్నత విద్యకు ఆర్థిక సహకారం అందిస్తున్న కెనరా బ్యాంక్ మమతా బ్రాంచ్ మేనేజర్ కొనగంటి ప్రవీణ్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ రాయల మారేశ్వరరావు, క్యాషియర్ ఎస్. రాంబాబు చేతుల మీదుగా మెరిట్ విద్యార్థినులకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. ఇదే విధంగా ప్రతి సంవత్సరం తమ కెనరా బ్యాంక్ తరఫున మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందజేస్తామని బ్యాంక్ అధికారులు విద్యార్థులకు తెలిపారు.

విద్యార్థుల్లో ఆర్థిక విషయాలపై అవగాహన పెంపొందించేందుకు 'విద్యార్థి జీవితంలో ఆర్థిక అక్షరాస్యత ప్రాధాన్యత' అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో జూనియర్ విభాగంలో కె. భవానీ, టి. నందవికాస్, సీనియర్ విభాగంలో తేజస్విని, ఎం. మీనాక్షి విజేతలుగా నిలిచారు. వారికి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చర్చి రోడ్ మేనేజర్ అనిల్ కుమార్ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

చిన్న వయసు నుంచే పొదుపు, బ్యాంకింగ్, ఆర్థిక ప్రణాళిక, బాధ్యతాయుతమైన ఆర్థిక నిర్వహణపై అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు. అగన్య ఫౌండేషన్ సహకారంతో నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ రోహిత్ రాజ్..



ఖమ్మం, ఆగస్టు 17:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ సోమవారం ఇల్లెందు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది పనితీరు, కేసుల నమోదు, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ.. డీఎస్పీ వెంకన్నబాబుతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పోలీస్ స్టేషన్ పనితీరుపై సుదీర్ఘంగా చర్చించారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. న్యాయం కోసం పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారితో అమర్యాదగా మాట్లాడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలని సూచించారు. ఎస్పీ వెంట ఎస్‌హెచ్‌ఓ సురేష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# పోక చెక్కల అక్రమ దిగుమతుల్లో ఎక్కువ భాగం క్లియరెన్స్‌కు బాధ్యత వహించిన కస్టమ్స్ బ్రోకర్ సంస్థ లైసెన్స్ సస్పెండ్

న్యూ ఢిల్లీ, ఆగస్టు 17:దక్షిణాసియా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎస్ఏఎఫ్టీఏ) కింద లభించే సుంకం మినహాయింపులను అక్రమంగా పొందేందుకు ఆగ్నేయాసియా దేశాలకు చెందిన పోకచెక్కలను (అరేకా నట్స్) బంగ్లాదేశ్ నుంచి వస్తున్నట్లు నకిలీ వివరాలు చూపిస్తూ దిగుమతి చేసుకుంటున్న ఒక భారీ నెట్‌వర్క్‌ను రెవెన్యూ ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్ (డీఆర్ఐ) నెల రోజుల పాటు సాగించిన నిఘా ఆపరేషన్‌లో ఛేదించింది. దీనివల్ల ప్రభుత్వానికి రూ.2,500 కోట్లకు పైగా ఆదాయ నష్టం వాటిల్లే అవకాశం ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ కేసులో సంబంధం ఉన్న తొమ్మిది మందిని అరెస్టు చేశారు.

భారత్‌లోకి పోక చెక్కల దిగుమతులపై 100 శాతం బేసిక్ కస్టమ్స్ డ్యూటీ విధిస్తారు. అయితే, ఎస్ఏఎఫ్టీఏ ఒప్పందం కింద అర్హత కలిగిన పోక చెక్కల దిగుమతులకు కస్టమ్స్ సుంకం నుంచి పూర్తిగా మినహాయింపు ఉంటుంది. నిర్దేశించిన మూలదేశ నిబంధనల ప్రమాణాలకు అనుగుణంగా ఉంటే బంగ్లాదేశ్‌లో ఉత్పత్తి అయిన పోకచెక్కలకు ఎస్ఏఎఫ్టీఏ కింద కస్టమ్స్ సుంకం మినహాయింపు లభిస్తుంది.

కొన్ని సిండికేట్లు పోకచెక్కల దిగుమతులపై అత్యంత భారీ స్థాయిలో సాఫ్టా మినహాయింపు ప్రయోజనాలను మోసపూరితంగా పొందుతున్నట్లు డిఆర్ఐ సేకరించిన సమాచారంలో వెల్లడైంది. ఇండోనేషియా, థాయిలాండ్, మలేషియా, ఇతర ఆగ్నేయాసియా దేశాల నుంచి సేకరించి, దిగుమతి చేసుకుంటున్న పోకచెక్కలను తిరిగి దిగుమతి చేసే క్రమంలో వాటి ఉత్పత్తి తయారీ దేశం బంగ్లాదేశ్ అంటూ నకిలీ వివరాలు చూపిస్తున్నట్లు తేలింది.

కోల్‌కతా, విశాఖ పట్నంలలోని దిగుమతిదారులు, కస్టమ్స్ బ్రోకర్లు, ఐఈసీ హోల్డర్లకు చెందిన పలు ప్రాంగణాల్లో ఏకకాలంలో జరిపిన సోదాల్లో పోకచెక్కల మూలం ఆగ్నేయాసియా దేశాలేనని రుజువు చేసే అనేక కీలక పత్రాలను, ముఖ్యమైన ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా దిగుమతి చేసుకున్న సరుకు అమ్మకాల ద్వారా వచ్చిన సొమ్ముగా భావిస్తున్న సుమారు రూ. 75 లక్షల నగదును కూడా డిఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం రవాణాలో ఉన్న దాదాపు 160 మెట్రిక్ టన్నుల పోకచెక్కల కన్సైన్మెంట్‌ను కూడా జప్తు చేశారు.

ఇటీవలి సంవత్సరాలలో పోకచెక్కల మోసపూరిత దిగుమతులు భారీ స్థాయిలో జరిగాయని, దీని ద్వారా ప్రభుత్వ ఖజానాకు రూ. 2,500 కోట్లకు పైగా కస్టమ్స్ సుంకం నష్టం వాటిల్లిందని ఇప్పటివరకు జరిపిన దర్యాప్తులో వెల్లడైంది. ఈ కుంభకోణానికి సూత్రధారులు ఆగ్నేయాసియా దేశాల నుంచి పోకచెక్కలను బంగ్లాదేశ్‌లోని ఒక నిర్దేశిత ఎగుమతి ప్రాసెసింగ్ జోన్ కు దిగుమతి చేసుకునేలా సహకరించారు. ఆ తర్వాత కేవలం కంటైనర్లు, సంచులను మార్చి, ఆ సరుకు బంగ్లాదేశ్ మూలానికి చెందిందేనంటూ నమ్మించి భారతదేశానికి తరలిస్తున్నారు. వీరు బంగ్లాదేశ్ అధికారుల నుంచి మోసపూరితంగా 'సాఫ్టా' కంట్రీ ఆఫ్ ఆరిజిన్ సర్టిఫికెట్లను పొందారు. ఈ కన్సైన్మెంట్ల దారి మళ్లింపు, డాక్యుమెంటేషన్, క్లియరెన్స్, రవాణా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూభారీ మొత్తంలో నగదు రూపంలో చెల్లింపులు స్వీకరిస్తూ ఈ వ్యవహారానికి సూత్రధారులుగా ఉన్నవారు భారతీయ దిగుమతిదారుల నుంచి పెద్ద ఎత్తున కమిషన్లను వసూలు చేస్తున్నారు. ఈ నిధుల మళ్లింపు, వాటిని వివిధ పద్ధతుల్లో దాచిపెట్టే ప్రక్రియ కోసం హవాలా మార్గాలు, డమ్మీ సంస్థలను ఉపయోగించినట్లు కూడా దర్యాప్తులో వెలుగుచూసింది.

ఈ కేసులో మెజారిటీ మోసపూరిత పోకచెక్కల దిగుమతుల క్లియరెన్స్‌కు ముఖ్యంగా ఒకే కస్టమ్స్ బ్రోకర్ సంస్థ కారణమని దర్యాప్తులో వెల్లడైంది. డిఆర్ఐ చేపడుతున్న ప్రస్తుత దర్యాప్తును పురస్కరించుకుని, సదరు కస్టమ్స్ బ్రోకర్ లైసెన్స్‌ను సంబంధిత అధికారి సస్పెండ్ చేశారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటివరకు తొమ్మిదిమందిని అరెస్టు చేశారు.

# సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా జూకంటి అనిల్ కుమార్

## –టంగుటూరు సర్పంచ్‌కు బాధ్యతలు



నల్గొండ, ఆగష్టు 17:యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా టంగుటూరు గ్రామ సర్పంచ్ జూకంటి అనిల్ కుమార్ నియమితులయ్యారు. హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం తెలంగాణ సర్పంచుల సంఘం జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయనను జిల్లా అధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి విరసనోళ్ల శ్రీనివాస్ గౌడ్ జూకంటి అనిల్ కుమార్‌కు నియామక పత్రాన్ని అందజేశారు.

జిల్లా సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు సంఘాన్ని బలోపేతం చేయాలని ఈ సందర్భంగా నాయకులు సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ సర్పంచుల సంఘం వ్యవస్థాపకుడు సుర్వి యాదయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగయ్య, రామ్‌మోహన్ రావు, వీ.వీ. రావు, శర్బనాపురం సర్పంచ్ మొగులగాని నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎంఈడీటీ వర్క్‌షాప్‌ను పాట్నాలో నిర్వహించనున్న గనుల మంత్రిత్వ శాఖ

న్యూ ఢిల్లీ, ఆగష్టు 17:కేంద్ర ప్రభుత్వ గనుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో కీలక, వ్యూహాత్మక ఖనిజ బ్లాకుల 8వ విడత వేలంపై రోడ్‌షోనూ, జాతీయ ఖనిజ అన్వేషణ, అభివృద్ధి ట్రస్ట్ (ఎన్ఎంఈడిటీ)పై వర్క్‌షాప్‌నూ బీహార్ లోని పాట్నాలో నిర్వహించనున్నారు.

బొగ్గు, గనుల శాఖ సహాయ మంత్రి శ్రీ సతీశ్ చంద్ర దూబె అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో బీహార్ ముఖ్యమంత్రి శ్రీ సమ్రాట్ చౌధరి, బిహార్ గనుల శాఖ మంత్రి డాక్టర్ ప్రమోద్ కుమార్ పాల్గొంటారు. బీహార్ గనుల శాఖ, భారత భూగర్భ సర్వే సంస్థ (జీఎస్ఐ), మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ కన్సల్టెన్సీ లిమిటెడ్ (ఎంఈసీఎల్)కు చెందిన ఉన్నతాధికారులతో పాటు పరిశ్రమ ప్రతినిధులు, పెట్టుబడిదారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని భావిస్తున్నారు.

ఈ 8వ విడత వేలంలో గ్రాఫైట్, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ (ఆర్ఈఈ), అరుదైన లోహాలు, వెనాడియం, గాలియం, టైటానియం, మోలిబ్డినం, టంగ్‌స్టన్, పొటాష్, ఫాస్ఫోరైట్, గ్లాకోనైట్ వంటి వివిధ రకాల కీలక, వ్యూహాత్మక ఖనిజాలకు చెందిన 20 బ్లాకులు ఉన్నాయి. వీటిలో 3 మైనింగ్ లీజ్ (ఎంఎల్), 17 కాంపోజిట్ లైసెన్స్ (సీఎల్) బ్లాకులు ఉన్నాయి.

రోడ్‌షో ద్వారా వేలానికి అందుబాటులో ఉన్న ఖనిజ బ్లాకుల సామర్థ్యం, వేలం విధానం, బిడ్డింగ్ ప్రక్రియ, కీలక, వ్యూహాత్మక ఖనిజాల రంగంలో పెట్టుబడులు, భాగస్వామ్యానికి ఉన్న అవకాశాలపై ఔత్సాహిక పెట్టుబడిదారులు, పరిశ్రమ వర్గాలకు సమగ్ర అవగాహన కల్పించనున్నారు.

ఖనిజ బ్లాకుల పై ఎంఈసీఎల్, ఖనిజాల వేలం ప్రక్రియ, టెండర్ పత్రంపై ఎస్‌బీఐసీఏపీఎస్, ఈ–వేలం ప్రక్రియపై ఎంఎస్‌టీసీ సంస్థలు సమగ్ర ప్రజెంటేషన్లు ఇవ్వనున్నాయి. ఎన్ఎంఈడీటీఈ కార్యక్రమంలో కాంపోజిట్ లైసెన్స్‌దారులు చేసిన ఖనిజ అన్వేషణ వ్యయాల్లో కొంత భాగాన్ని తిరిగి చెల్లించే ఎన్ఎంఈడీటీ పథకంపై కూడా ఈ కార్యక్రమంలో ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.

అనంతరం భాగస్వామ్య వర్గాల మధ్య పరస్పర చర్చకు, వేలం ప్రక్రియకు సంబంధించిన సందేహాల నివృత్తికి ఓపెన్ హౌస్ నిర్వహించనున్నారు.

కార్యక్రమం రెండో భాగంలో ఖనిజ అన్వేషణ: ప్రణాళిక, అమలు, నివేదికల తయారీ అంశంపై వర్క్‌షాప్ నిర్వహించనున్నారు.

భారత్‌లో ఖనిజ అన్వేషణకు ఉన్న అవకాశాలు, జాతీయ భూవిజ్ఞాన డేటా రిపాజిటరీ (ఎన్జీడీఆర్)ని ఉపయోగించి అన్వేషణ బ్లాకుల రూపకల్పన, ఖనిజ అన్వేషణ నివేదికల తయారీ వంటి అంశాలను వివరించనున్నారు.

భారత భూగర్భ సర్వే సంస్థ (జీఎస్ఐ) ఉన్నతాధికారులు సాంకేతిక అంశాలపై ప్రత్యేక సెషన్లు నిర్వహించనున్నారు.

ఖనిజ అన్వేషణను ప్రోత్సహించడం, కీలక, వ్యూహాత్మక ఖనిజ వనరుల అభివృద్ధిని వేగవంతం చేయడం, ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని పెంచడం, దేశ ఖనిజ భద్రతను బలోపేతం చేయడం కోసం ప్రభుత్వం కొనసాగిస్తున్న కృషిని ఈ కార్యక్రమం తెలియచేస్తుంది.

అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, స్వచ్ఛ ఇంధనం, ఇతర వ్యూహాత్మక రంగాలకు అవసరమైన ఖనిజాల దేశీయ అన్వేషణ, అభివృద్ధిని మరింత విస్తరించడం ద్వారా ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి కూడా ఈ కార్యక్రమం తోడ్పడుతుంది.

# ఆగస్టు 21 వరకు 'బ్రిక్స్ ఐసీటీ ట్రాక్' కార్యక్రమాలను నిర్వహించనున్న కేంద్ర టెలీకమ్యూనికేషన్ల విభాగం

న్యూఢిల్లీ, ఆగష్టు 17:బ్రిక్స్‌కు ఈ సంవత్సరం (2026) అధ్యక్ష పదవీబాధ్యతలను భారత్ నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా 'బ్రిక్స్ ఐసీటీ ట్రాక్' (ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్ టెక్నాలజీస్ ట్రాక్)ను టెలీకమ్యూనికేషన్ల విభాగం (డీఓటీ) ఈ నెల 17 నుంచి 21 వరకూ పుణేలో ఏర్పాటు చేయనుంది. "సుదృఢ భవిష్యత్తు కోసం నూతన ఆవిష్కరణలు, సహకారం, పరివర్తన (ఐసీటీ)"ను 'ఐసీటీ ట్రాక్'కు ఇతివృత్తంగా తీసుకున్నారు. బ్రిక్స్ వేదిక ఆధ్వర్యంలో ప్రముఖ రంగాలకు సంబంధించి దేశం నలుమూలలా నిర్వహిస్తున్న వరుస సమావేశాల్లో 'ఐసీటీ ట్రాక్' ఒకటి. ప్రపంచంలో ఎదుగుతున్న మార్కెట్లు, అభివృద్ధి చెందుతున్న దేశాలు మొత్తం పదకొండు 'బ్రిక్స్' కూటమిలో సభ్య దేశాలుగా ఉన్నాయి. అవి.. బ్రెజిల్, చైనా, ఈజిప్టు, ఇథియోపియా, భారత్, ఇండొనేషియా, ఇరాన్, రష్యా, సౌదీ అరేబియా, దక్షిణాఫ్రికా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్.

అయిదు రోజుల పాటు కొనసాగే ఐసీటీ ట్రాక్‌లో.. బ్రిక్స్ సభ్య దేశాలకు చెందిన కమ్యూనికేషన్స్ శాఖ మంత్రులు, ప్రభుత్వ సీనియర్ అధికారులు, ఐసీటీ నిపుణులు పాల్గొంటారు. వారు సమాచారం, కమ్యూనికేషన్ సాంకేతికత రంగాల్లో సహకారాన్ని పెంపొందింప చేసుకోవడానికి, డిజిటల్ రంగంలో సురక్షిత, సమ్మిళిత, దృఢతర భవితను ఆవిష్కరించేందుకు ప్రయత్నిస్తారు. ఈ అయిదు రోజుల్లోనూ మూడు కీలక కార్యక్రమాలను నిర్వహిస్తారు:

ఐసీటీలలో సహకారానికి ఉద్దేశించిన బ్రిక్స్ వర్కింగ్ గ్రూపు 7వ సమావేశం.. 2026 ఆగస్టు 17 నుంచి 19 వరకూ

2026 ఆగస్టు 17 నుంచి 19 వరకూ నిర్వహించే 7వ బ్రిక్స్ ఐసీటీ వర్కింగ్ గ్రూపు సమావేశంతో కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ప్రతినిధులు సార్వత్రిక, సార్థక, తక్కువ ఖర్చుతో కూడిన, పటిష్ఠమైన కనెక్టివిటీని దృష్టిలో పెట్టుకొని ఐసీటీ విస్తారిత అనుబంధ వ్యవస్థల (ఇకోసిస్టమ్స్)ను రూపొందించడంపై చర్చిస్తారు. అలాగే విశ్వసనీయమైన, సురక్షితమైన, మానవుల పట్ల మిత్రపూర్వకంగా ఉండే డిజిటల్ వాతావరణాన్ని నెలకొల్పడం, సమ్మిళిత అభివృద్ధికి దోహదం చేసే డిజిటల్ నైపుణ్యాలనూ, సామర్థ్యాలనూ పెంచడం, కృత్రిమ మేధ (ఏఐ), నవతరం కమ్యూనికేషన్లు, డిజిటల్ మాధ్యమం ద్వారా ప్రజలకు వివిధ సేవలను అందించడం, సైబర్ భద్రత కల్పన, ఇంటర్‌నెట్‌ను బాలలు సురక్షిత విధానాల్లో ఉపయోగించుకొనేటట్లు చూడడం, డిజిటల్ ఇకోసిస్టమ్ పరంగా పరస్పరం సహకారాన్ని అందజేసుకోవడంతో పాటు, ఐసీటీలో నూతన ఆవిష్కరణలను, అంకుర సంస్థలను, ఔత్సాహిక పారిశ్రామికత్వాన్ని పటిష్ఠపరచడం వంటి కీలక ప్రాధాన్య రంగాలపై కూడా వారు చర్చించనున్నారు.

2026 ఆగస్టు 20న 'డిజిటల్ బ్రిక్స్ ఫోరమ్ అండ్ ఎక్స్‌పో'

భారత్ 2026 ఆగస్టు 20న 'డిజిటల్ బ్రిక్స్ ఫోరమ్ అండ్ ఎక్స్‌పో'ను ఏర్పాటు చేయనుంది. ఇప్పుడిప్పుడే ఉనికిలోకి వస్తున్న డిజిటల్ సాంకేతికతలతో పాటు సుదృఢ ఐసీటీ ఇకోసిస్టమ్స్‌లో సహకారం గురించి చర్చించడానికీ, ప్రదర్శనలో పాలుపంచుకోవడానికీ ఒక వేదికగా ఇది ఉపయోగపడనుంది.

సైబర్ భద్రత, విశ్వసనీయ ఐసీటీలు అన్న అంశాలపై బృంద చర్చలకు ఈ ఫోరమ్‌లో అవకాశం కల్పిస్తారు. ఆన్‌లైన్ సేవలను బాలలు సురక్షితంగా వినియోగించుకొనే విధానాల్ని రూపొందించడం, మన్నికైన, దృఢతర డిజిటల్, ఐసీటీ ఇకోసిస్టమ్స్ రూపకల్పన వంటి అంశాలు కూడా ఈ చర్చలలో చోటు చేసుకుంటాయి.

బ్రిక్స్ కమ్యూనికేషన్ల మంత్రుల 12వ సమావేశం

2026 ఆగస్టు 20న బ్రిక్స్ కమ్యూనికేషన్ల మంత్రుల 12వ సమావేశం ఉంటుంది. ఈ సమావేశంలో భారత్ పక్షాన కేంద్ర కమ్యూనికేషన్లు, ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ జ్యోతిరాదిత్య ఎమ్. సింధియా పాల్గొంటారు. బ్రిక్స్ సభ్య దేశాల మంత్రులు కూడా ఈ సమావేశంలో పాల్గొని, బ్రిక్స్ ఐసీటీ ట్రాక్ కు సంబంధించిన ప్రాధాన్యాలపై చర్చిస్తారని భావిస్తున్నారు. వారు మన్నికైన, దృఢతర ఐసీటీ ఇకోసిస్టమ్స్, సైబర్ భద్రత, విశ్వసనీయ ఐసీటీ, డిజిటల్ నైపుణ్య సాధన, సామర్థ్యాల పెంపు, నూతన ఆవిష్కరణలు, అంకుర సంస్థలు, ఔత్సాహిక పారిశ్రామికత్వం రంగాల్లో సహకారాన్ని మరింత ముందుకు తీసుకువెళ్తారని ఆశిస్తున్నారు.

బ్రిక్స్ కూటమికి భారత్ అధ్యక్షత వహిస్తున్న కాలంలో ఈ మూడు కీలక కార్యక్రమాలనూ నిర్వహించనుండడం.. ఐసీటీ రంగాల్లో అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేయడం, డిజిటల్ రంగంలో నూతన ఆవిష్కరణలతో పాటు సాంకేతికత ఆధారిత, దీర్ఘకాలిక, సమ్మిళిత అభివృద్ధిని కూడా ప్రోత్సహించడం పట్ల భారత్ కనబరుస్తున్న నిబద్ధతకు అద్దం పడుతోంది.

# జనరల్ అటామిక్స్ ఏరోనాటికల్ సిస్టమ్స్ సంస్థతో రక్షణ మంత్రిత్వశాఖ ఒప్పందం



న్యూ ఢిల్లీ, ఆగష్టు 17:భారత నౌకాదళ నిఘా వ్యవస్థను మరింత బలపేతం చేసే దిశగా రక్షణ మంత్రిత్వశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. నౌకాదళ రక్షణ కోసం రెండు 'ఎంక్యూ–9బీ సీ గార్డియన్ హై ఆల్టిట్యూడ్ లాంగ్ ఎండ్యూరెన్స్ (హెచ్ఏఎల్ఈ) రిమోట్‌లీ పైలటెడ్ ఎయిర్‌క్రాఫ్ట్ సిస్టమ్స్ (ఆర్‌పీఏఎస్)'ను 30 నెలల పాటు లీజుకు తీసుకునేందుకు జనరల్ అటామిక్స్ ఏరోనాటికల్ సిస్టమ్స్ సంస్థతో (జీఏ–ఏఎస్ఐ)తో మంత్రిత్వశాఖ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం విలువ సుమారు రూ.1,943 కోట్లు. 2026 ఆగస్టు 17న న్యూఢిల్లీలోని కర్తవ్య భవన్–2లో రక్షణ శాఖ అదనపు కార్యదర్శి, డైరెక్టర్ జనరల్ (కొనుగోళ్లు విభాగం) శ్రీ ఎ. అన్బరసు సమక్షంలో ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. అధునాతన సాంకేతిక వ్యవస్థలు, అత్యాధునిక సెన్సర్లు, అధునాతన పెలోడ్‌లతో కూడిన ఎంక్యూ–9బీ సీ గార్డియన్ హెచ్ఏఎల్ఈ ఆర్‌పీఏఎస్.. భారత నౌకాదళానికి చెందిన సముద్ర పరిధిపై అవగాహన సామర్థ్యాలను గణనీయంగా పెంచనున్నాయి. ఈ వ్యవస్థలు విస్తారమైన సముద్ర ప్రాంతాల్లో నిరంతర నిఘా, గూఢచార సమాచారం సేకరణ, పర్యవేక్షణ, గూఢచర్య సామర్థ్యాలను అందిస్తాయి. దీని ద్వారా హిందూ మహాసముద్ర ప్రాంతంలో చోటుచేసుకునే పరిణామాలను పర్యవేక్షించి, తక్షణమే స్పందించడానికి భారత నౌకాదళ దళాలకు ఇవి ఎంతగానో దోహదపడతాయి.

# ఏడాదిలో కోటి మంది యువతకు కృత్రిమ మేధ నైపుణ్య శిక్షణ: ప్రధానమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగష్టు 17:80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎర్రకోట ప్రాంగణం నుంచి జాతిని ఉద్దేశించి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రసంగించారు. కృత్రిమ మేధ విద్య, క్రీడలు, పౌర రక్షణ, సెమీకండక్టర్ తయారీ, అణు విద్యుత్, మహిళా సాధికారత రంగాలలో అనేక నూతన కార్యక్రమాలను, నిర్దేశిత లక్ష్యాలను ప్రకటించారు.

కోటి మంది యువతకు కృత్రిమ మేధ శిక్షణ: రాబోయే సంవత్సర కాలంలో కోటి మంది యువతకు కృత్రిమ మేధ నైపుణ్యాలలో శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రకటించారు. కృత్రిమ మేధ వేగంగా విస్తరిస్తున్న ఈ తరుణంలో ప్రపంచవ్యాప్తంగా ఏఐ రంగానికి నాయకత్వం వహించేలా భారతీయ యువతకు ఈ కార్యక్రమం పూర్తి సామర్థ్యాన్ని కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు.

వివిధ పోటీ పరీక్షలకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్: వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత కోసం ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తేనున్నట్లు ప్రధానమంత్రి తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు కోచింగ్ కేంద్రాల వల్ల పడుతున్న ఆర్థిక భారాన్ని ప్రస్తావిస్తూ.. డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలు, అందుబాటులో ఉన్న ప్రతిభావంతులైన ఉపాధ్యాయులను ఒకే వేదికపైకి తెచ్చి, దేశ యువతకు ఉచిత కోచింగ్ అందించే పూర్తి స్థాయి వ్యవస్థను రూపొందిస్తామని వివరించారు.

దేశవ్యాప్తంగా 5 నుంచి 15 ఏళ్ల చిన్నారులకు క్రీడా ప్రతిభాన్వేషణ:

5 నుంచి 15 సంవత్సరాల వయసు గల చిన్నారుల్లో ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించేందుకు గ్రామాలు, నగరాలు, పాఠశాలల వ్యాప్తంగా ప్రత్యేక ప్రతిభాన్వేషణ ప్రచారాన్ని చేపడతామని ప్రధానమంత్రి ప్రకటించారు. ఈ ప్రచారంలో ఎంపిక చేసిన చిన్నారులకు ప్రత్యేక శిక్షణ అందించి, అంతర్జాతీయ స్థాయిలో దేశానికి ప్రాతినిధ్యం వహించేలా తీర్చిదిద్దుతామని చెప్పారు. ప్రస్తుతం భారత్ పాల్గొనని లేదా అర్హత సాధించని ఒలింపిక్ క్రీడలలో కూడా సామర్థ్యాన్ని పెంచుకోవడంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని స్పష్టం చేశారు.

ఆధునిక సవాళ్లను ఎదుర్కొనేందుకు శక్తిమంతమైన పౌర రక్షణ వ్యవస్థ:

మారుతున్న యుద్ధ తంత్రాల స్వభావాన్ని వివరిస్తూ, దేశంలో ఒక శక్తిమంతమైన పౌర రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు ప్రధానమంత్రి వెల్లడించారు. నేటి కాలంలో యుద్ధాలు కేవలం సరిహద్దులకే పరిమితం కావడం లేదని, అవి చమురు శుద్ధి కర్మాగారాలు, బ్యాంకింగ్ రంగం, డేటా సెంటర్లు, కర్మాగారాలు, ఇతర మౌలిక వసతులపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. గత శతాబ్దపు యుద్ధాల ఆధారంగా రూపొందించిన పాత పౌర రక్షణ వ్యవస్థలు ఇప్పుడు కాలం చెల్లినవని.. అందుకే ఆధునిక వ్యవస్థలపై పౌరులకు అవగాహన కల్పిస్తూ, ఆధునిక సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనగల పెద్ద ఎత్తున స్వచ్ఛంద సివిల్ రక్షణ దళాన్ని అభివృద్ధి చేస్తామని ప్రధాని తెలిపారు.

స్వావలంబనను బలోపేతం చేసేందుకు మరిన్ని సెమీకండక్టర్ ప్లాంట్లు:

డిజిటల్, సాంకేతిక ప్రపంచంలో సెమీకండక్టర్ చిప్‌ల ప్రాముఖ్యతను స్పష్టం చేస్తూ, ఈ రంగంలో భారత్ వేగంగా స్వయంసమృద్ధి వైపు అడుగులు వేస్తోందని ప్రధానమంత్రి తెలిపారు. ఇప్పటికే మూడు సెమీకండక్టర్ ప్లాంట్లు అందుబాటులోకి వచ్చాయని, వాటి నుంచి తయారైన చిప్‌ల ఎగుమతులు కూడా ప్రారంభమయ్యాయని చెప్పారు. రాబోయే ఏడు, ఎనిమిది ఏళ్లలో మరో అయిదు నుంచి ఎనిమిది కొత్త సెమీకండక్టర్ ప్లాంట్లు ఏర్పాటు కానున్నాయని వెల్లడించారు. సెమీకండక్టర్ రంగంలో స్వయంసమృద్ధి సాధించడమే వికసిత్ భారత్ దిశగా ప్రధాన చోదక శక్తి అని ఆయన అభివర్ణించారు.

2047 నాటికి 100 గిగావాట్ల అణు విద్యుత్ లక్ష్యం: కృత్రిమ మేధ, డేటా సెంటర్లు, సాంకేతిక పరికరాల వినియోగం వల్ల పెరుగుతున్న విద్యుత్ అవసరాలను ప్రస్తావిస్తూ.. ఇంధన భద్రత, అణు విద్యుత్ ప్రాధాన్యతను ప్రధానమంత్రి వివరించారు. 2047 నాటికి 100 గిగావాట్ల అణు విద్యుత్ సామర్థ్యాన్ని సాధించాలనే స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, ఈ దశాబ్దంలోనే 5 కొత్త అణు రియాక్టర్లను ప్రారంభించనున్నామని ప్రకటించారు. ఫాస్ట్ బ్రీడర్ అణు సాంకేతికతలో భారత్ ఈ ఏడాది కీలక మైలురాయిని చేరుకుందని, ఇది అణు ఇంధన రంగంలో స్వయంసమృద్ధికి దారితీసే గొప్ప అడుగు అని పేర్కొన్నారు.

6 కోట్ల లఖ్‌పతి దీదీల నూతన లక్ష్యం: దేశ నిర్మాణంలో మహిళల పాత్రను కొనియాడుతూ.. అంతకుముందు నిర్దేశించుకున్న 3 కోట్ల లఖ్‌పతి దీదీల లక్ష్యాన్ని ఇప్పటికే అధిగమించినట్లు ప్రధానమంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఇప్పుడు దేశం 6 కోట్ల మంది లఖ్‌పతి దీదీలను తయారు చేయడమే నూతన లక్ష్యంగా ముందుకు సాగుతుందని ప్రకటించారు. మరో 3 కోట్ల మంది మహిళలను ఆర్థికంగా సాధికారులను చేయడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో మహిళా శక్తి సరికొత్త విప్లవాన్ని తీసకొస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఐటీడీఏ ముట్టడికి భారీగా తరలివచ్చిన ఆదివాసీలు



వరంగల్, ఆగష్టు 17::ఆదివాసీ హక్కుల పరిరక్షణతో పాటు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఏటూరునాగారం ఐటీడీఏ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొమరం భీమ్ జంక్షన్ నుంచి ఐటీడీఏ కార్యాలయం వరకు ఆదివాసీలు భారీ ర్యాలీ చేపట్టారు. "జై ఆదివాసీ.. జై జై ఆదివాసీ" అంటూ నినాదాలు చేస్తూ ఐటీడీఏ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఆదివాసీ హక్కులను పరిరక్షించాలని, లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ప్రతి గూడెం, ప్రతి కుటుంబం నుంచి ఆదివాసీలు ఐక్యంగా ఉద్యమంలో పాల్గొని తమ హక్కుల కోసం పోరాడాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# ఆలేరు ప్రజావాణిలో 12 ఫిర్యాదుల స్వీకరణ..



నల్గొండ, ఆగష్టు 17: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగిన ఈ కార్యక్రమం నోడల్ అధికారి, ఎంపీడీవో కె. సత్య ఆంజనేయ ప్రసాద్ పర్యవేక్షణలో కొనసాగింది. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు, వైద్యాధికారి హైమావతి, పశువైద్యాధికారి చైతన్య, సీడీపీవో స్వరాజ్యం, ఎంపీవో అనురాధ, ఏపీవో అరుణ హాజరయ్యారు.

ఆలేరు మండలం, మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు ప్రజావాణికి హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మొత్తం 12 మంది తమ ఫిర్యాదులను నమోదు చేశారు. వీటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి నాలుగు, మున్సిపాలిటీకి నాలుగు, గనుల శాఖకు రెండు, గిరిజన సంక్షేమ శాఖకు ఒకటి, పౌరసరఫరాల శాఖకు ఒక ఫిర్యాదు చొప్పున ఉన్నాయి. ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, తదుపరి చర్యల నిమిత్తం సంబంధిత శాఖలకు పంపినట్లు అధికారులు తెలిపారు.

# కామారెడ్డిలో బీఆర్ఎస్ నాయకుల ధర్నా..

## -మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ హౌస్ అరెస్ట్..
## -లింగంపేట్ ధర్నాకు వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు



కామారెడ్డి, ఆగష్టు 17:(నేటినిజం ప్రతినిధి) కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ చేపట్టిన ధర్నా కామారెడ్డిలో ఉద్రిక్తతకు దారితీసింది. లింగంపేట్‌లో ధర్నాకు వెళ్తున్న ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్‌ను పోలీసులు కామారెడ్డిలో హౌస్ అరెస్ట్ చేశారు. జాజాల సురేందర్ ఇంటి నుంచి బయటకు వెళ్లకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. దీంతో నియోజకవర్గంలోని ఇతర మండలాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున జాజాల ఇంటికి చేరుకుని సంఘీభావం తెలిపారు. కామారెడ్డి పట్టణంలో ధర్నా ముగించుకుని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబోద్దీన్ ఆధ్వర్యంలో నాయకులు జాజాల ఇంటికి చేరుకున్నారు.

అనంతరం జాజాల సురేందర్‌ను ఇంటి నుంచి బయటకు తీసుకురావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. బీఆర్ఎస్ నాయకులను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పోలీసులను తోసుకుంటూ బీఆర్ఎస్ నాయకులు ముందుకు సాగారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు పాత జాతీయ రహదారిపైకి చేరుకుని ఇంటర్నేషనల్ హోటల్ ముందు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జాజాల సురేందర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మేనిఫెస్టోలో లేకపోయినా షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి పథకాల ద్వారా పేదింటి ఆడబిడ్డలకు ఆర్థిక సాయం అందించామని గుర్తు చేశారు.

అలాంటి పథకాలను ఈ ప్రభుత్వం అమలు చేయడం ఇష్టం లేక తమకు అనుకూలమైన వ్యక్తులతో కోర్టులో కేసు వేయించిందని ఆరోపించారు. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకపోవడంతోనే కోర్టు ఆరు వారాల పాటు పథకాలను నిలిపివేసిందని అన్నారు. ప్రభుత్వ అసమర్థత కారణంగానే పథకాలు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. వెంటనే కోర్టులో కౌంటర్ దాఖలు చేసి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు జరుగుతున్న సమయంలో కేవలం ఎల్లారెడ్డి నియోజకవర్గంలోనే నాయకులు, కార్యకర్తలను అడ్డుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారా, ఎమ్మెల్యే చెప్పారా అని ప్రశ్నించారు. ఎల్లారెడ్డి ఉద్యమాల గడ్డ అని, ఉద్యమాలు చేసిన చరిత్ర తమదని పేర్కొన్నారు. ఎంతమంది పోలీసులు అడ్డుకున్నా భయపడేది లేదని జాజాల సురేందర్ స్పష్టం చేశారు.

# ఇండియా-థాయ్‌లాండ్ సంయుక్త సైనిక విన్యాసం: మైత్రీ-XV కోసం బయలుదేరిన భారత సైనిక బృందం

న్యూఢిల్లీ, ఆగష్టు 17:భారత్-థాయిలాండ్ సంయుక్త సైనిక విన్యాసమైన మైత్రి-XV (2026)లో పాల్గొనేందుకు భారత సైనిక బృందం ఈ రోజు థాయిలాండ్‌కు బయలుదేరింది. ఈ15వ విడత విన్యాసాలు థాయిలాండ్‌లోని సూరత్ థానిలో ఉన్న విభవాది రంగసిత్ క్యాంప్‌లో 2026 ఆగస్టు 18 నుంచి 31 వరకు జరుగుతాయి. 2025, సెప్టెంబర్‌లో మేఘాలయలోని ఉమ్రోయ్‌లో ఉన్న ఫారిన్ ట్రైనింగ్ నోడ్‌లో మునుపటి విడత విన్యాసాలను నిర్వహించారు.

భారత సైన్యం, రాయల్ థాయ్ సైనిక బృందాల్లో ఒక్కొక్కదానిలోనూ 85 మంది సిబ్బంది ఉన్నారు. భారత సైనిక బృందంలో ప్రధానంగా 9 గూర్ఖా రైఫిల్స్‌కు చెందిన దళాలు ఉన్నాయి. రాయల్ థాయ్ సైనిక బృందంలో అయిదో డివిజన్‌కు చెందిన 25వ ఇన్ఫాంట్రీ బ్రిగేడ్‌లోని మూడో బెటాలియన్ సిబ్బంది ఉన్నారు. ఈ విన్యాసాల్లో భాగంగా అటవీ, సెమీ-అర్బన్ ప్రాంతాల్లో కార్యకలాపాలపై దృష్టి సారించిన కంపెనీ స్థాయి సంయుక్త శిక్షణ ఉంటుంది.

భారతదేశం, థాయిలాండ్ మధ్య సైనిక సహకారాన్ని పెంపొందించడమే ఈ మైత్రీ విన్యాసాల లక్ష్యం. ఈ విన్యాసాలు ఐక్యరాజ్యసమితి చార్టర్‌లోని ఏడో అధ్యాయం కింద అటవీ, సెమీ-అర్బన్ వాతావరణంలో తిరుగుబాటు/ఉగ్రవాద నిరోధక సంయుక్త కార్యకలాపాలను అమలు చేయడంలో ఉమ్మడి సామర్థ్యాలను ఈ విన్యాసాలు పెంపొందిస్తాయి. ఈ శిక్షణలో క్షేత్రస్థాయి విన్యాసాలు, పోరాట చర్చలు, ఉపన్యాసాలు, ప్రదర్శనలు, ముగింపు విన్యాసం ఉంటాయి. సంయుక్త విన్యాసాల్లో భాగంగా తమ కార్యకలాపాల అనుభవాన్ని పంచుకోవడంతో పాటు.. ఆధునిక పరికరాలను, సాంకేతిక పరిజ్ఞానాలను కాంటింజెంట్లు ప్రదర్శిస్తాయి.

భారత్, థాయిలాండ్ మధ్య ఉత్తమ పద్ధతులను పరస్పరం పంచుకోవడానికి, సైనిక సహకారాన్ని బలోపేతం చేయడానికి ముఖ్యమైన వేదికగా 2026లో మైత్రి విన్యాసాలు ప్రారంభమయ్యాయి. రెండు దేశాల సైన్యం మధ్య పరస్పర కార్యాచరణ సామర్థ్యాన్ని, పరస్పర అవగాహనను, స్నేహభావాన్ని ఈ విన్యాసాలు పెంపొందిస్తాయి. తద్వారా రెండు దేశాల మధ్య ఉన్న దీర్ఘకాల ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేస్తాయి.

# పథకాలను పునరుద్ధరించే వరకు పోరాటం ఆగదు..

## -డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్



హైదరాబాద్, ఆగష్టు 17: పేద ప్రజలకు ఉపయోగపడేలా గత ప్రభుత్వం తీసుకొచ్చిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబీమా పథకాలను ప్రభుత్వం తొలగించడం సరికాదని, వాటిని పునరుద్ధరించే వరకు పోరాటం ఆగదని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ హెచ్చరించారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారిపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.

కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు తరలివచ్చారు. ప్లకార్డులు చేతబట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం రెడ్యానాయక్ మాట్లాడుతూ పేదలు, బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచించి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రస్తుత ప్రభుత్వం తొలగించడం తగదన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, ప్రజలు తగిన సమయంలో తగిన సమాధానం చెబుతారని విమర్శించారు. సాగునీటి కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ప్రాజెక్టులు నిర్మిస్తే వాటిని పక్కనపెట్టి రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దీనివల్ల రైతులకు అన్యాయం జరుగుతోందన్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కల్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబీమా పథకాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పథకాలను పునరుద్ధరించే వరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ గుడిపూడి నవీన్‌కుమార్, నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు రవిచంద్ర, అయూబ్‌ఖాన్, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యం

## -ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్న జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్.



సంగారెడ్డి, ఆగష్టు 17 (నేటి నిజం ప్రతినిధి)ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించిన ఎస్పీ, ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను ఓపికగా విన్నారు.

ఫిర్యాదుల వివరాలను తెలుసుకున్న అనంతరం సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓలతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. స్థానిక పోలీస్‌స్టేషన్లలో తమ సమస్యలకు పరిష్కారం లభించని పక్షంలో ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి హాజరై తమ సమస్యలను తెలియజేయాలని సూచించారు.

ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా పరిశీలించి, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు.

# ములుగులో పైలాన్ ఆవిష్కరించిన ముఖ్యమంత్రి



ములుగు, ఆగష్టు 17:(నేటినిజం ప్రతినిధి) ములుగులో గట్టమ్మ ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన పైలాన్ ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్.

ములుగులో కొత్త కలెక్టరేట్ సముదాయాన్ని ప్రారంభించిన సీఎం, మంత్రులు.కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం

# ప్రజల వద్దకే ప్రజావాణి..

## -సీఎం రేవంత్‌రెడ్డి ప్రజా పాలనకు నిదర్శనం: బొడ్డు గంగన్న



ఆదిలాబాద్, ఆగష్టు 17: మండల స్థాయిలో ప్రజావాణి సేవలను అందుబాటులోకి తీసుకురావడం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజా పాలనకు నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ కడెం మండల అధ్యక్షుడు బొడ్డు గంగన్న అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఇకపై జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రతి సోమవారం మండల స్థాయిలోనే ప్రజావాణి సేవలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు.

ప్రజలకు మరింత చేరువగా పాలనను తీసుకెళ్లాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. రైతులు, మహిళలు, యువత, వృద్ధులు, పేదలు తమ సమస్యలను ప్రజావాణి ద్వారా నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం పొందే అవకాశం కలుగుతుందన్నారు. ప్రజల సమస్యలను విని, వాటికి పరిష్కారం చూపించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. 'ప్రజల కోసం ప్రభుత్వం ప్రజల వద్దకే పాలన' అనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని బొడ్డు గంగన్న అన్నారు.

మండల స్థాయిలో ప్రజావాణి సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి కడెం మండల ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం పొందాలని కోరారు. కార్యక్రమంలో ఆర్టీఏ మెంబర్ తుమ్మల మల్లేష్, మహిళా సెల్ మండల అధ్యక్షురాలు బోయిని మంగ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రాజేశ్వర్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు సలీమ్, మండల ఉపాధ్యక్షుడు బబ్లు, ప్రధాన కార్యదర్శి ముడికే మల్లేష్ యాదవ్, కోశాధికారి లక్ష్మణ్, కార్యదర్శి నరేష్, అంబారిపేట్ సర్పంచ్ రమేష్, మండల నాయకులు ధర్మయ్య, గంగాధర్, బ్రహ్మచారి, నగేష్, షర్ఫొద్దీన్, కన్నె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో వనదేవతలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు

## -చేయూత పింఛన్ల చెక్కుల పంపిణీ, వాటర్ ప్లాంట్ ప్రారంభం
## -మహిళా సంఘాల సభ్యులతో ముఖ్యమంత్రి ముచ్చట

ములుగు, ఆగష్టు 17:(నేటినిజం ప్రతినిధి)రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదివారం ములుగు జిల్లాలోని ప్రముఖ గిరిజన పుణ్యక్షేత్రం మేడారంలో పర్యటించారు. బిచ్కుంద నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో మేడారం చేరుకున్న ముఖ్యమంత్రికి రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు.

ఆలయ ప్రాంగణానికి చేరుకున్న ముఖ్యమంత్రికి గిరిజన పూజారులు సాంప్రదాయ డోలు వాయిద్యాలు, గిరిజన సంప్రదాయాల నడుమ ఘనంగా స్వాగతం పలికారు. మేడారంలోని వనదేవతలు సమ్మక్క-సారలమ్మల గద్దెలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వనదేవతలను ప్రార్థించారు. తన మొక్కులలో భాగంగా వనదేవతలకు నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించారు.

24 మంది మహిళలకు చేయూత పింఛన్ల పంపిణీ

గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అర్హులైన 24 మంది వితంతువులు, ఒంటరి మహిళలకు చేయూత సామాజిక భద్రత పింఛన్లను ముఖ్యమంత్రి స్వయంగా అందజేశారు. ఒక్కొక్కరికి నెలకు రూ.2,016 చొప్పున అందించే పింఛన్లకు సంబంధించిన చెక్కులను లబ్ధిదారు లకు అందించారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తెలిపారు.ఆలయ ప్రాంగణంలో ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డి మొక్క నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. పచ్చదనం పెంపొందించేందుకు ప్రజలు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.

మేడారానికి వచ్చే భక్తుల దాహార్తిని తీర్చేందుకు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తాగునీటి ప్లాంట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. భక్తులకు పరిశుభ్రమైన తాగునీరు అందుబాటులో ఉండేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను సూచించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముచ్చటించారు. మహిళా సంఘాలు చేపడుతున్న కార్యక్రమాలు, వారి ఉపాధి, ఆర్థిక అభివృద్ధికి సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. మహిళా సంఘాల సభ్యులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు.అనంతరం ముఖ్యమంత్రి మేడారం నుంచి ములుగుకు తిరుగుపయనమయ్యారు.ఈ పర్యటనలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి అనసూయ (సీతక్క), అడ్లూరి లక్ష్మణ్, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, కడియం కావ్య, బలరాం నాయక్, ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, గండ్ర సత్యనారాయణ రావు, నాయని రాజేందర్ రెడ్డి, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, జారే ఆదినారాయణ, మురళి నాయక్,దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు, సెర్ప్ సీఈఓ దివ్య, మేడారం ఈఓ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ప్రజల సమస్యలపై అధికారుల దృష్టి.

## -ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి: అధికారులకు సూచనలు.



సంగారెడ్డి, ఆగస్టు 17(నేటి నిజం ప్రతినిధి) సంగారెడ్డి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి?ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతులను సంబంధిత అధికారులు స్వీకరించి పరిశీలించారు.

ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చేలా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అందిన ప్రతి ఫిర్యాదును నమోదు చేసి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా అర్హత, నిబంధనల మేరకు ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అవసరమైన సందర్భాల్లో సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.

మండల స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు నిరంతరం చర్యలు చేపడుతున్నట్లు మండల ప్రజా పరిషత్ అధికారులు వెల్లడించారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# కరుడు గట్టిన స్వాతంత్ర్య యోధుడు నేతాజీ

## ఆగస్టు 18... సుభాష్ బోస్ మృతి చెందిన దినంగా భావించ బడుతున్న సందర్భంగా

భారతదేశ స్వాతంత్ర్య సమరంలో అహింసా మార్గంలోనే మాత్రమే కాదు పోరాట (సాయుధ) మార్గంనూ బ్రిటర్లపై పోరాడుదామని పిలుపిచ్చిన సమర సేనాని నేతాజీ సుభాష్. వలస వాదాన్ని ప్రతిఘటించడంలో ధైర్యంగా పోరాడటం చేయడంలో సుభాష్ చంద్రబోస్‌కు చేసిన కృషి అపూర్వం, అనన్య సామాన్యం, అజరామరం.

ఇండియన్ సివిల్ సర్వీసెస్ కు ఎంపికైనప్పటికీ తృణప్రాయంగా ఉద్యోగాన్ని వదులుకొని దేశానికి స్వాతంత్ర్యం తేవడమే ప్రథమ కర్తవ్యం అని ఉద్యమంలోకి అడుగుపెట్టిన స్వాతంత్ర్య పిపాసి. భారతీయుడు గౌరవప్రద జీవితాన్ని గడపేలా చేసేందుకు తనను తాను కట్టుబడి ఉన్న ఒక అద్భుతమైన వ్యక్తి.

"ఆజాద్ హిందూ ఫైజ్" ను స్థాపించి భారత్ కు స్వాతంత్ర్యం తీసుకు రావడంలో కీలకపాత్ర వహించాడు. స్వాతంత్ర్యం రావాలంటే సొంత సైన్యంతో పాటు ఇతర దేశాల సహకారం కూడా అవసరమని భావించాడు. సుభాష్ బాబు మేథో పరాక్రమం, సంస్థాగత నైపుణ్యాలకు కూడా ప్రసిద్ధి చెందారు. ప్రతి భారతీయుడు గౌరవప్రదమైన జీవితాన్ని గడపేలా చేసేందుకు గాను తనను తాను కట్టుబడి ఉన్న ఒక అద్భుతమైన వ్యక్తి. సుభాష్ బాబు మేథో పరాక్రమం, సంస్థాగత నైపుణ్యాలకు కూడా ప్రసిద్ధి చెందారు.

2021నుండి నేతాజీ జన్మదినమైన జనవరి 23న ప్రతి సంవత్సరం అంతర్జాతీయ స్థాయిలో 'పరాక్రమ దివస్'గా జరపాలని కేంద్రం ప్రభుత్వం నిర్ణయించింది.

భారత దేశానికి స్వాతంత్ర్యం రావడానికి అహింస మార్గంలో గాంధీ మార్గంలో కొందరు నాయకుల పోరాటం ఎంత ముఖ్యమో, సుభాష్ బోస్ పోరాట పటిమ అంతే ప్రధానం. తన జీవితంలో స్వార్థం లేకుండా దేశ స్వాతంత్ర్య సాధనే పరమార్థం గా, 12 దేశాలు తిరిగి అతి పెద్ద సైనిక బలగాన్ని ఏర్పాటు చేసి బ్రిటీష్ సామ్రాజ్యానికి వణుకు పుట్టించిన ఒక గొప్ప యుద్ధ వీరుడు సుభాష్ చంద్రబోస్. నివృత్తి కాని సందేహంగా ఆయన అదృశ్యం జరగక పోయి ఉంటే 1947 కంటే రెండు సంవత్సరాల ముందే స్వాతంత్ర్యం వచ్చి ఉండేదని చాలా మంది నమ్ముతారు.

సుభాష్ చంద్రబోస్ జనవరి 23, 1897 లో ప్రభావతి దేవి, జానకి నాద్ బోస్ దంపతులకు కటక్ లో జన్మించాడు. బాల్యం నుండే ఎక్కడ అన్యాయం జరిగిన ఎదురు నిలిచి అడిగేవాడు. ఇంటర్ చదివే రోజుల్లో "స్వేచ్ఛా సేవ సంఘ్" అనే సంస్థ ఏర్పాటు చేసి యువకులకు సమాజ సేవ, ధ్యానం, మానసిక ఆరోగ్యం కోసం వ్యాయామం వంటి అనేక అంశాల పైన ఉపన్యాసాలు ఇచ్చేవాడు. బోస్ కు స్వామి వివేకానంద అంటే ఎంతో ఇష్టం. ఇక 1919లో ఇండియన్ సివిల్ సర్వీసెస్ ఉత్తమ ర్యాంక్ సాధించి శిక్షణ కోసం ఇంగ్లాండ్ వెళ్ళాడు. 1920 లో ఇంగ్లాండ్ లో జరిగిన పరీక్షలో మెరిట్ లో ఉత్తీర్ణుడైనాడు.

అయితే జలియన్ వాలా భాగ్ వార్త తెలిసిన అతడికి మనసులో ఆవేదన కలిగి దానిని మధ్యలోనే వదిలేసి 1921 లో ఇండియా తిరిగి వచ్చాడు. తరువాత గాంధీజీ కలిసి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ లో చేరాడు. చిత్తరంజన్ దాస్ వద్ద పనిచేసే వాడు. ప్రిన్స్ ఆఫ్ వేల్స్ భారత దేశానికి వచ్చినప్పుడు నిరసన తెలిపినందుకు ఆర్నెల్లు జైలు శిక్ష విధించారు. ఇక అయన జైలు నుండే కలకత్తా శాసన సభకు ఎన్నికయ్యాడు.

జైలులో నిరాహార దీక్ష వల్ల ఆరోగ్యం క్షీణించడం చూసి బ్రటిష్ ప్రభుత్వం కొన్ని ఆంక్షలు విధిస్తు ఆయనను విడుదల చేసింది. ఆ తర్వాత బెంగాల్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, అఖిల భారత కాంగ్రెస్స్ సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యాడు.

అలా దేశమంతా పర్యటిస్తూ ఆయన చేసే ప్రసంగాలకు లక్షలాది మంది ప్రేరితులయ్యారు. ఉప్పు సత్యాగ్రహ సమయంలో బోస్ ను నిర్బంధించడం కాకుండా దేశ బహిష్కరణ కూడా చేసారు.

ఆ సందర్భంలో అయన యూరప్ లో పర్యటించి హిట్లర్, ముస్సోలిని వంటి మహానీయులను కలిసాడు. అయితే బోస్ హిట్లర్ ని కలసిన సందర్భంలో ఒక సంఘటన జరిగింది. హిట్లర్ కోసం వేచి చూస్తుండగా ఒక వ్యక్తి వచ్చి విషయం ఏమిటి అని అడుగగా నేను మీ బాస్ హిట్లర్ తో మాట్లాడాలని జవాబిచ్చాడు. అయితే కొద్దిసేపటికి వచ్చిన హిట్లర్ బోస్ తో చర్చలు చేసి వెళుతుండగా నీ వద్దకు "ముందుగా వచ్చిన వ్యక్తి హిట్లర్ కాదని నీకెలా తెలిసింది అని ప్రశ్నించిగా, నా భుజాన్ని తట్టే ధైర్యం హిట్లర్ కు తప్ప మరెవ్వరికీ



లేదని" ఆయన జవాబిచ్చాడు.

అయితే 1934 వ సంవత్సరంలో సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొని జైలు పాలై, ఆరోగ్యం దెబ్బతినడంతో చికిత్స నిమిత్తం ఆయనని ఆస్ట్రియాకు తరలించారు. ఇలా ఆస్ట్రియలో చికిత్స పొందుతున్న ఆయన యూరప్‌లో ఉన్న భారతీయ విద్యార్థులను ఏకం చేసి, వారు స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొనేలా చేయాలని బోస్ భావించాడు.

"ద ఇండియన్ స్ట్రగుల్" అనే పుస్తకం రాసే సందర్భంలో ఇంగ్లీష్ వచ్చి టైప్ చేయగలిగే ఒక వ్యక్తిగా పరిచయమైన 23 ఏళ్ల ఎమిలీ షెంకెల్ అనే ఆస్ట్రియా యువతిని తన సహాయకురాలిగా నియమించు కోగా, ఎమిలీ 1934 జూన్ నుంచి బోస్‌తో కలిసి పని చేయగా, వారి మధ్య ప్రేమ చిగురించిందని చెపుతారు.

స్వాతంత్ర్యం తప్ప వేరే ఆలోచన లేని బోస్ 1934-36 లో జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు అయినాక దేశమంతా తిరుగుతూ తన ఉపన్యాసాలతో దేశంలోనే అత్యంత ప్రజాధారణ కలిగిన నాయకుడయ్యాడు. ఇలా గొప్ప నాయకుడిగా ఉన్న సమయంలో కాంగ్రెస్ లో అంతర్గతగా జరిగిన కుట్రల కారణంగా 1939 లో ఆయనను కాంగ్రెస్ నుండి బహిష్కరించారు. ఆ తరువాత వెంటనే ఫార్వర్డ్ బ్లాక్ అనే పార్టీ ని స్థాపించి దేశం అంతటా పర్యటించగా ఆయనకి మద్దతుగా కొన్ని లక్షల్లో జనాలు అయన వెంట నడిచారు. ఇలా ఉద్యమ కారుడిగా ప్రజల్లో చైతన్యం

నింపుతుండగా 1941 అరెస్ట్ చేసి తప్పనిసరి పరిస్థితుల్లో విడుదల చేసి గృహ నిర్బంధంలో ఉంచారు. కానీ అయన పథకం ప్రకారం హమ్మద్ జియా ఉల్ హక్ అనే మారు పేరుతో పాస్ పోర్ట్ సంపాదించి తప్పించుకుని తన వ్యక్తి గత సేవకుడు భగత్ రామ్ కు రహమత్ ఖాన్ అని పేరు పెట్టి కాబుల్ కి వెళ్ళాడు. అక్కడ ఉత్తం చంద్ మల్హోత్రా అనే వ్యాపారి ఆయనకి ఆశ్రయం కల్పించగా అక్కడ ఉంటూనే రష్యా, జర్మని, ఇటాలి దేశ రాయబారులతో మంతనాలు చేసాడు.

1941 మార్చ్ 18 న అక్కడి నుండి ఒర్లాండ్ అనే మారు పేరుతో సమర్ఖండ్, మాస్కో ల మీదుగా బెర్లిన్ చేరుకొని జపాన్, ఇటలి, జెర్మని లకు చెందిన సైన్యాధికారులను కలుసు కున్నాడు. ఇలా చేరుకున్న బోస్ ను వారు స్వతంత్ర భారత రాయబారిగా గుర్తించారు. ఆ తరువాత బోస్ అక్కడే ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపించాడు. 1941 ఫిబ్రవరి 27 న బోస్ రేడియోలో ఇచ్చిన ప్రసంగం యావత్ దేశాన్ని కదిలించింది.

ప్రపంచ యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో జపాన్ లోని ఆజాద్ హింద్ ఫౌజ్ సభ్యులు బోస్ ను అక్కడికి ఆహ్వానించగా 45 రోజుల పాటు జలాంతర్గామిలో ప్రయాణించి అక్కడ మత్సుడ అని పేరు మార్చు కున్నాడు. అక్కడ బోస్ ఇచ్చిన స్ఫూర్తిదాయకమైన ఉపన్యాసాలతో హింద్ ఫౌజ్ లో తండోప తండాలుగా సైనికులు చేరారు. ఇక్కడ మహిళలకు ప్రత్యేకంగా ఝాన్సీ లక్ష్మి బాయి రెజిమెంట్ ను ఏర్పాటు చేసి మహిళలకు యుద్ధ శిక్షణ నివ్వడం మొదలు పెట్టారు.

ఇలా ఎంతో శక్తివంతమైన సైన్యాన్ని తయారుచేసి చలో ఢిల్లీ అనే నినాదంతో ప్రత్యక్ష యుద్దానికి దిగి జపాన్ సహకారంతో ఇంఫాల్, అండమాన్, నికోబార్ లను జయించి అక్కడ స్వతంత్ర భారత పతాకాన్ని ఎగురవేసి ముందుకు సాగుతుండగా ఆయనకి కష్టాలు మొదలయ్యాయి.

తనకు అండగా నిలిచినా జపాన్ దేశం యుద్ధంలో ఓటమికి చేరువైంది. ఇక బర్మాలో వరదల కారణంగా ఆరోగ్యం క్షీణిస్తూ అనేక మంది సైనికులు మరణించారు. ఆ సమయంలో రష్యా దాడికి దిగి, అణుబాంబు వేయడంతో జపాన్ అతలాకుతలం అయింది. అప్పటివరకు తనకు అండగా ఉన్న జపాన్ అలా అవ్వడంతో బోస్ నిస్సహాయు డైనాడు. ఆ తరువాత సింగపూర్, రంగూన్ సైనిక దళాలకు బ్రిటిష్ దళాలు దగ్గరయ్యాయి. 1945వ సంవత్సరం ఆగస్టు భారత జాతీయ సైన్యానికి సహకరించిన జపాన్ సైనిక దళాలు బ్రిటిష్ సైనిక దళాలకు శరణుజొచ్చాయి. దీనితో నేతాజీ సింగపూర్‌ను వీడి వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. 1945 ఆగస్టు 18 వ తేదీన తైపీలో జరిగిన విమాన ప్రమాదంలో అయన మరణించి నట్లుగా రేడియో లో ప్రకటించారు.

ఇక తైవాన్ కి సంబంధించిన ఎయిర్ క్రాష్ లో చంపేశారని కొందరు, ఆగస్ట్ 1945 తర్వాత నేతాజీ రష్యాలో ఉన్నాడని చెప్పడం వల్ల అతను చనిపోలేదని మరికొందరు, సుభాష్ చంద్రబోస్ మారువేశంలో మన దేశం లోనే ఉన్నాడని ఇలా ఎన్నో రకాలుగా చెప్పుకునేవారు.

సైన్యానికి శిక్షణ ఇచ్చేప్పుడు... "నేను మీకు కేవలం ఆకలి, దాహం, కష్టం, మృత్యువును మాత్రమే ఇవ్వగలను. నాకు మీ రక్తాన్ని ఇవ్వండి. మీకు స్వతంత్రాన్ని ఇస్తాను"... అని సైన్యంలో విశ్వాసాన్ని చిగురించేలా చేసేవాడు. దేశం కోసం ఎవరు చేయని విధంగా అహింస వలన కాదు, పోరాడితేనే స్వాతంత్ర్యం వస్తుందని కట్టు బట్టల్తో జపాన్ వెళ్లి ఇండియన్ ఆర్మీని సిద్ధం చేసి బ్రిటీష్ సైన్యానికి గుండెల్లో రైళ్లు పరిగెత్తించి చివరికి స్వాతంత్ర్య చూడ కుండానే కనుమరుగైన యోధుడు బోస్.

నేతాజీ సుభాస్ చంద్రబోస్ యొక్క విలువైన వారసత్వాన్ని, చరిత్రను పరిరక్షించడానికి భారత ప్రభుత్వం అనేక రకాల చర్యలను చేపట్టింది. న్యూఢిల్లీలోని ఎర్రకోట వద్ద నేతాజీపై మ్యూజియం ఏర్పాటు చేశారు.

దీనిని 23.01.2019న ప్రధాని ప్రారంభించారు. దేశంలో చారిత్రాత్మక విక్టోరియా మెమోరియల్ భవనంలో కోల్‌కతాలో నేతాజీపై లైట్ అండ్ సౌండ్ షో శాశ్వత ప్రదర్శన ఏర్పాటు చేయడానికి ప్రణాళిక చేయ బడింది. అండమాన్, నికోబార్‌లోని 3 ద్వీపాలకు పేరు మార్చి ప్రధాని మోదీ రాస్ ద్వీపానికి నేతాజీ సుభాష్ "చంద్రబోస్ ద్వీపంగా" పేరు మార్చారు.



-రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

# కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు కొనసాగించాలి..

### -వేల్పూర్‌లో బీఆర్ఎస్ నిరసన.. మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి డిమాండ్



నిజామాబాద్, ఆగష్టు 17:కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలు, మహిళలు, రైతులు, వృద్ధుల సంక్షేమాన్ని విస్మరించిందని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మహిళలతో కలిసి తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. పేదింటి ఆడబిడ్డల వివాహ భారాన్ని తగ్గించేందుకు కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు లక్షలాది కుటుంబాలకు అండగా నిలిచాయని వేముల ప్రశాంత్‌రెడ్డి తెలిపారు.

ఈ పథకాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 13 లక్షల మంది ఆడబిడ్డలకు దాదాపు రూ.13 వేల కోట్ల ఆర్థిక సహాయం అందించామని పేర్కొన్నారు. కల్యాణలక్ష్మి ఆర్థిక సాయాన్ని దశలవారీగా పెంచి రూ.1,00,116కు తీసుకెళ్లిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు. ప్రస్తుతం కల్యాణలక్ష్మి పథకాన్ని రద్దు చేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. కోర్టు కేసుల పేరుతో కాలయాపన చేయకుండా పథకాన్ని కొనసాగిస్తామని ప్రభుత్వం స్పష్టమైన అఫిడవిట్ దాఖలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో కల్యాణలక్ష్మి ఆర్థిక సాయంతో పాటు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని విస్మరించిందని విమర్శించారు.

బాల్కొండ నియోజకవర్గంలో గత ప్రభుత్వ కాలం నుంచి పెండింగ్‌లో ఉన్న సుమారు 500 మందితో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హత పొందిన మరో 4,500 మంది కలిపి దాదాపు 5,000 మంది ఆడబిడ్డలకు తులం బంగారం బకాయి ఉందని తెలిపారు.

ఒక్కొక్కరికి తులం చొప్పున సుమారు 50 కిలోల బంగారం అవసరమవుతుందని, ప్రస్తుత అంచనా ప్రకారం దాని విలువ సుమారు రూ.75 కోట్ల వరకు ఉంటుందని పేర్కొన్నారు. మహిళలకు నెలకు రూ.2,500, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఆసరా పింఛన్ రూ.4,000, రైతులకు ఎకరానికి రూ.15 వేల రైతుభరోసా, రూ.2 లక్షల రుణమాఫీ వంటి ఎన్నికల హామీలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

హామీలు ఇచ్చి ఓట్లు తీసుకుని అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించడం ప్రజలను మోసం చేయడమేనన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్లు, కంటి వెలుగు వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని విమర్శించారు. రైతు రుణమాఫీ, రైతుభరోసా విషయంలోనూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎరువుల పంపిణీలో యాప్ విధానం, యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు సేవ చేసే కేంద్రాలుగా ఉండాల్సి ఉండగా అధికార పార్టీ నాయకులు, పైరవీకారుల జోక్యం పెరిగిందని వేముల ఆరోపించారు. తహసీల్దార్ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లలో రాజకీయ జోక్యాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. సహజ వనరుల దుర్వినియోగం జరుగుతోందని ఆరోపించారు.

పేదల హక్కుల కోసం ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై కేసులు నమోదు చేయడం, లాఠీచార్జీలు చేయడం సరికాదన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో పూర్తిగా విఫలమైందని, ఆ పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగిం చడంతో పాటు ఎన్నికల హామీ మేరకు తులం బంగారం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే పేదలు, మహిళలు, రైతులు, వృద్ధులను సమీకరించి ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాధితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి..

### -త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలి: పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

కరీంనగర్, ఆగష్టు 17: బాధితుల నుంచి అందిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి, చట్టపరమైన నిబంధనల ప్రకారం సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను సీపీ దృష్టికి తీసుకువచ్చారు.

ఫిర్యాదులను స్వయంగా పరిశీలించిన పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులతో మాట్లాడి, సమస్యలపై పారదర్శకంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును బాధ్యతగా పరిగణించి నిర్ణీత సమయంలో పరిష్కరించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రజలకు మరింత చేరువగా ఉంటూ శాంతిభద్రతలను పరిరక్షించడంతో పాటు మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ నిరంతరం కృషి చేస్తోందని సీపీ తెలిపారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నాగుల పంచమి సందర్భంగా సర్పంచ్ ప్రత్యేక పూజలు

మెదక్, ఆగష్టు 17: నాగుల పంచమి సందర్భంగా నార్సింగి మండల కేంద్రంలోని గరికపొట్టి మైసమ్మ నాగుల పుట్ట వద్ద సర్పంచ్ ఆకుల సుజాత మల్లేశం గౌడ్ సోమవారం పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగదేవతకు భక్తిశ్రద్ధలతో పూజలు చేసి ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా నాగుల పంచమి ప్రాధాన్యాన్ని పురస్కరించుకుని భక్తులు పుట్ట వద్ద పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.

# గుజరాత్‌కు పీడీఎస్ బియ్యం స్మగ్లింగ్..

### -దబిల్‌పూర్ కమాన్ వద్ద 270 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం

హైదరాబాద్, ఆగష్టు 17:పేదలకు పంపిణీ చేయాల్సిన ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యాన్ని అక్రమంగా గుజరాత్‌కు తరలిస్తున్న ముఠాను పోలీసులు, పౌరసరఫరాల శాఖ అధికారులు పట్టుకున్నారు. మేడ్చల్ మండలం డబిల్‌పూర్ పట్టణ కమాన్ సమీపంలోని జాతీయ రహదారి 44పై లారీని తనిఖీ చేసి భారీగా పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. పక్కా సమాచారం మేరకు డబిల్‌పూర్ వద్ద లారీని అడ్డుకుని తనిఖీ చేయగా అందులో దాచిన 540 బస్తాల బియ్యం ఉన్నట్లు గుర్తించారు. మొత్తం సుమారు 270 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

లారీని కూడా అదుపులోకి తీసుకున్నారు. షామీర్‌పేట్ మండల పరిధి నుంచి గుజరాత్‌లోని అహ్మదాబాద్‌కు బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.

# కాంగ్రెస్‌ను గ్రామగ్రామాన బలోపేతం చేయాలి..

### -ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



మహబూబ్‌నగర్, ఆగష్టు 17:మహబూబ్‌నగర్‌లో అభివృద్ధి ఉండాలి తప్ప రాజకీయాలు ఉండకూడదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. మహబూబ్‌నగర్‌కు చెందిన ప్రముఖ ఎక్సైజ్ కాంట్రాక్టర్ వాల్దాస్ ప్రతాప్‌గౌడ్ మిత్రబృందంతో పాటు వివిధ పార్టీలకు చెందిన సుమారు రెండు వేల మంది నాయకులు, కార్యకర్తలు హైటెక్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి చేరేలా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్‌లో చేరే ప్రతి ఒక్కరినీ గౌరవంతో స్వాగతిస్తున్నామని తెలిపారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ప్రజలకు మంచి జరగాలనే ఆలోచనతో రాజకీయాల్లో ఉన్నామని, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఇతర పార్టీలకు చెందిన వారిని కాంగ్రెస్‌లోకి తీసుకురావాలనే ఉద్దేశం తమకు లేదని స్పష్టం చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, యువతకు అవకాశాలు, విద్య, వైద్యం, మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించడమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా నిలిచేలా ప్రతి ఒక్కరూ సమష్టిగా పనిచేయాలని కోరారు. ఇప్పటికే జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేసిన పలువురు అభ్యర్థులు విజయం సాధించారని, రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్‌కు ప్రజల నుంచి ఆదరణ లభిస్తోందని పేర్కొన్నారు.

మహబూబ్‌నగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు చెందిన కార్పొరేటర్లు విజయం సాధించడం ప్రజల్లో పార్టీపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని అన్నారు. ప్రజల పక్షాన నిలబడి, ప్రజలకు మేలు చేసే విధానాలను అమలు చేస్తున్నందుకే కాంగ్రెస్‌కు ప్రజల ఆశీర్వాదం లభిస్తోందని తెలిపారు. కాంగ్రెస్‌లో చేరిన ప్రతాప్‌గౌడ్, బాగన్నగౌడ్, జగన్మోహన్‌గౌడ్ తదితరుల సేవలను అభినందించారు. బాగన్నగౌడ్ వంటి నాయకులు యువతకు మార్గదర్శకంగా నిలుస్తూ సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

రాజకీయాలు కేవలం పదవులు, అధికారానికి పరిమితం కాకుండా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే నిజమైన రాజకీయమని అన్నారు. తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం, విద్యుత్, పాఠశాలలు, వైద్య సదుపాయాలు, ఉపాధి అవకాశాలు వంటి మౌలిక అవసరాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని తెలిపారు. పిల్లలకు నాణ్యమైన విద్య అందించి వారు ఉన్నత స్థాయికి ఎదిగేలా వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. ప్రజల వ్యాపారాలు, ఉపాధి, స్థానిక సమస్యలు, యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని విధానాలు రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిబా పూలే చూపిన సామాజిక న్యాయం, సమానత్వం, విద్య, సాధికారత మార్గంలో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.

వెనుకబడిన వర్గాలు, పేదలు, బలహీన వర్గాలు, మహిళలు, యువతకు సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఓర్పుతో, క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

పదవుల కోసం కాకుండా ప్రజాసేవను ప్రధాన లక్ష్యంగా చేసుకుని పనిచేయాలని అన్నారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వినోద్‌కుమార్, ఎన్.పి. వెంకటేష్, సిరాజ్ ఖాద్రీ, సీజే బెనహర్, హన్వాడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్, గౌర్రెల కాపరుల సహకార సంఘం చైర్మన్ శాంతన్న యాదవ్, నాయకులు మైత్రి యాదయ్య, ఓబీసీ సెల్ చైర్మన్ రాజుగౌడ్, ఎస్సీ సెల్ చైర్మన్ బాలయ్య, మహబూబ్‌నగర్ నగర కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar,Hyderabad-500020. Telangana.
'Editor: **BAISA DEVADAS.**
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.